ప్రజాశక్తి

మంగళవారం 3 అక్టోబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల





సామాజిక ఉద్యమాన్ని
రజతోత్సవ స్ఫూర్తితో నడుపుదాం

కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురామ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆవిర్భవించిన గత 24 సంవత్సరాల కాలంలో నిర్వహించిన సామాజిక ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తూ సమస్యలు పరిష్కారం అయ్యేదాకా మరింత సమరశీలంగా ఉద్యమిద్దామని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి .రఘురామ్ పిలుపునిచ్చారు. సామాజిక ఉద్యమాన్ని రజతోత్సవ స్ఫూర్తితో నడుపుదామన్నారు. సోమవారం కెవిపిఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా స్థానిక కెవిపిఎస్ జిల్లా కార్యాలయం, గాంధీనగర్ భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అట్లూరి రాఘవులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురామ్ సంఘం జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక ఉద్యమ పోరాటాల చరిత్ర కలిగిన సంఘం కెవిపిఎస్ అని, సంఘం ఏర్పడిన ఈ 24 ఏళ్లలో రాజ్యం మరిచిన రాజ్యాంగపు హక్కులను దళితులకు అందించడం, అంటరానితనం నిర్మూలన కోసం ఎన్నో ప్రతిఘటనా పోరాటాలు నిర్వహించిందన్నారు. ఇప్పటికే దళిత రక్షణ యాత్ర పేరుతో కలిసి వచ్చిన సంఘాలను ▶ 2లో



కెవిపిఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎన్ఐఏ సోదాలు

- కెఎన్‌పిఎస్ నేతల ఇళ్లల్లో తనిఖీలు
- 10న హైదరాబాద్‌కు రావాలని నోటీసులు

ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో పలు చోట్ల సోమవారం ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహించారు. ఉదయం 5.30 మధ్యాహ్నం వరకు చీమకుర్తి, పొదిలి, సంతమాగులూరు ప్రాంతాల్లో ప్రజాసంఘాల నేతల ఇళ్లల్లో తనిఖీలు చేశారు. నేతలకు ఈ నెల పదిన విచారణకు హైదరాబాద్‌కు రావాలని నోటీసులు ఇచ్చారు.

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తిలో ఎన్ఐఎ అధికారుల సోదాల కలకలం రేపాయి. సోమవారం ఉదయం 5.30 నుంచి 10 గంటల వరకు ఐదు గంటల పాటు కెఎన్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుడ్డువెంకటరావు నివాసంలో సోదాలు చేశారు. ఇంట్లోకి ప్రవేశించారు. ఎవరినీ లోనికి రానీయకుండా ఆపారు. ఇంట్లో వెంకటరావు భార్య ఆదిలక్ష్మి, కుమారుడు, కుమార్తెలను పలు ప్రశ్నలు అడిగారు. మావోయిస్టులతో సంబంధాలు ఏమైనా ఉన్నాయా? అని గుచ్చిగుచ్చి ప్రశ్నించారు. కొత్తగా రేకుల ఇల్లు కట్టుకున్నారు? డబ్బులు ఎక్కడ నుంచి వచ్చాయని ప్రశ్నించారు. పిల్లలు ఏం చదువుతున్నారు? వారికి డబ్బులు ఎక్కడివి? అని అడిగారు. వారి ఫోన్లు, డైరీలు పరిశీలించారు. బీరువా వెదికారు. ఫ్రిజ్ తెరిచి చూశారు. ఇంట్లో మూలమూలా పరిశీలించారు. బాత్‌రూములు, ఇంటి పరిసరాలు క్షుణ్ణంగా తనికీ చేశారు. వారికి ఎలాంటి సమాచారం దొరకలేదు. అనంతరం అధికారులు బయటికి వెళ్లి మళ్లీ తిరిగి వచ్చారు. వచ్చాక దుడ్డు వెంకటరావు భార్య ఆదిలక్ష్మి, పిల్లలతో ఈ నెల 10న హైదరాబాద్‌కు విచారణకు హాజరు కావాలని నోటీసులు అందజేసి, సంతకాలు చేయించుకున్నారు.



పొదిలి, కుంచేపల్లిలో సోదాలు చేస్తున్న అధికారులు



చీమకుర్తిలో తనిఖీలు చేస్తున్న ఎన్ఐఎ అధికారులు

కుంచేపల్లిలో మాజీ మావోయిస్టు ఇంట్లో..

పొదిలి: మండలంలోని కుంచేపల్లి గ్రామంలో మాజీ మావోయిస్టుగా పనిచేసిన బాదం రామిరెడ్డి ఇంటిని సోమవారం ఉదయం ▶ 2లో

గాంధీజీ కలలుగన్న
సమాజ నిర్మాణానికి కృషి

ఇన్‌ఛార్జి కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గాంధీజీ కలలుగన్న సమాజం నిర్మించడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ సిహెచ్.శ్రీధర్ తెలిపారు. మహాత్మాగాంధీ జయంతి, లాల్‌బహుదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమం సోమవారం స్థానిక స్పందన సమావేశం మందిరంలో జరిగింది. కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన గాంధీజీ, లాల్‌బహుదూర్‌శాస్త్రి చిత్రపటాలకు ఆయన పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ అహింస మార్గాన్ని గాంధీజీ ఎంచుకొని దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టారని తెలిపారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అందులో భాగంగానే సచివాలయాల ద్వారా పరిపాలన వ్యవస్థను ప్రజల వద్దకు తెచ్చిందన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో గోపికష్ణ, పర్యవేక్షకులు సితారత్నం, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ శ్రీధర్



మాట్లాడుతున్న కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్

భూకబ్జా ముఠాలపై కఠినచర్యలు

- జేసీ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటు
- కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నకిలీ స్టాంపులు, దస్తావేజులు సృష్టించి భూకబ్జాలకు పాల్పడుతున్న ముఠాపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ హెచ్చరించారు. మహాత్మాగాంధీజీ జయంతిని పురస్కరించుకొని సోమవారం స్థానిక గాంధీరోడ్డు గ్రామ చావడి వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాత్రికేయులతో కలెక్టర్ మాట్లాడుతూ స్టాంపు పేపర్లు, గతంలో ఉన్న పాత రెవెన్యూ రికార్డులు, సేవలో ఉన్న కుటుంబ సభ్యుల సర్టిఫికెట్లు వంటి కాగితాలు దొంగతనంగా తీసుకొని నకిలీ దస్తావేజులతో భూకబ్జాలకు పాల్పడుతున్న ముఠా విషయం ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఎలాంటి భయాలు లేకుండా పారదర్శకంగా ఏ పార్టీ, ▶ 2లో

'వెలిగొండ' ప్రారంభ తేదీ ఎప్పుడో.?

- ఈ నెలలోనే ప్రారంభిస్తామని సిఎం హామీ
- నిర్వాసితులకు ప్యాకేజీలు ఇప్పటికీ పూజ్యం
- పాలకపక్ష నేతలకు సవాల్‌గా మారిన ప్రాజెక్టు



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

గతేడాది సిఎం జగన్ చీమకుర్తి సభలో వెలిగొండను వచ్చే ఏడాది అక్టోబర్‌లో ప్రారంభిస్తామని.. వెలిగొండను ప్రారంభించాకే ఎన్నికలకు వెళతామని ప్రకటించారు. దీంతో నిర్వాసితులు కూడా తమకు ఈ లోపే ప్యాకేజీలు అందుతాయని ఆశపడ్డారు. సిఎం చెప్పిన గడువు రానే వచ్చింది. అక్టోబరులోనే అంటే ఈ నెలలోనే ఆయన ప్రారంభించాల్సి ఉంది. తేదీ ఎప్పుడన్నది పాలకపక్ష నేతలే చెప్పాలి. జిల్లా నేతలకు ఈ తేదీ గుర్తుందా? లేదా? అనేదీ ఆలోచించాలి. సిఎం చెప్పిన నెల రానే వచ్చినా దానికి అనుగుణంగా పనులు మాత్రం కనిపించడం లేదు. వెలిగొండ ప్రారంభించడానికి అవసరమైన చర్యలు లేవు. ఇప్పటికీ అక్కడే 11 ముంపు గ్రామాల నిర్వాసితులు నివాసముంటున్నారు. అన్నీ వదిలి ఈ నెలలో అక్కడ నుంచి బయటకు రావడం సాధ్యమా? వస్తే వాళ్లంతా ఎక్కడ నివాసం ఉ ండాలి? పునరావాస కాలనీలు ఏర్పాటు కాలేదు. ఇళ్లూ కట్టుకోలేదు. కారణం వారికి పునరావాసం కల్పించలేదు. పరిహారాలు, ప్యాకేజీలు అందలేదు. దీంతో ఉన్నఫళంగా వారంతా ఊళ్లు వదిలి.. ఇళ్లూ వాకిళ్లు వదిలిపెట్టి పిల్లలను చంకన వేసుకుని.. గొడ్లను, ఆవులను ఇతర జీవాలను తీసుకుని బయటకు రాగలరా? అనే ప్రశ్నలకు సమాధానం లేదు. వస్తే ఎక్కడ ఉండాలనేదీ స్పష్టత లేదు. పట్టణాలకు వచ్చి అద్దెలకు ఉండాలన్నా అంతమందికి ఇళ్ల దొరకడం కష్టం. వెలుగొండను ప్రారంభించడానికి జరగాల్సిన ప్రక్రియ ఏదీ జరగలేదు. ఇప్పుడు ప్రారంభించాలంటే సొరంగాల పనులు కూడా పూర్తి కాలేదు. అవి కూడా అసంపూర్తిగానే ఉన్నాయి. సుమారు 7 వేల మందికిపైగా ప్యాకేజీలు ఇవ్వాల్సి ఉంది. ఇందు కోసం రూ.800 కోట్లకుపైగానే ▶ 2లో



ఒంగోలులో టిడిపి దీక్షలలో మాట్లాడుతున్న దామచర్ల జనార్ధన్

చంద్రబాబు అరెస్టుతో వైసిపి పతనం ▶ 8లో

రజతోత్సవ స్ఫూర్తితో నడుపుదాం

(మొదటిపేజీ తరువాయి)

కలుపుకొని గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ఉద్యమాన్ని ప్రారంభించామని, ఈ ఉద్యమాన్ని దేశం మొత్తం విస్తరింపజేస్తామన్నారు. డిసెంబర్ 4న దేశ రాజధాని ఢిల్లీలో దళితులంతా ఐక్యంగా ప్రజాస్వామ్యవాదుల సహకారంతో హక్కులకై గర్జించేందుకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అత్తంటి శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్, ఎస్‌డి హుస్సేన్ ఆవాజ్ నాయకులు కెవిపిఎస్ నాయకులు సురేష్, దాస్ పాల్గొన్నారు.

'వెలిగొండ' ప్రారంభ తేదీ ఎప్పుడో.?

(మొదటిపేజీ తరువాయి)

నిధులు కావాలి. ఇప్పుడు ఈ నిధులు కూడా నాలుగు నెలల క్రితమే ఇస్తే వారందరికీ చెల్లించే వీలుండేది. నిర్వాసితులు బయటకు వచ్చి కాలనీల్లో ఇళు కట్టుకునే అవకాశం ఉండేది. దీనిపై ప్రభుత్వానికి దృష్టి లేదు. మంత్రి ఆదిమూలపు సురేష్ కూడా సీరియస్‌గా తీసుకునే పరిస్థితి లేదు. అంతా నిధులతోనే ముడిపడి ఉంది. సిఎం జగన్ వద్దకు జిల్లా నేతలు అందరూ వెళ్లి దీని గురించి చెప్పిన పరిస్థితి కూడా లేదు. ఇటీవల పక్కనే ఉన్న కర్నూలు జిల్లాలోనూ వెలుగొండను సిఎం జగన్ ప్రస్తావించారు. ఈ నెలలో అయితే దీన్ని ప్రారంభించే పరిస్థితి మాత్రం కనిపించడం లేదు. గ్రామాలు ఖాళీ చేయాల్సిందే. నిర్వాసితులకు ప్యాకేజీలు ఇవ్వాలి. ఆ ప్రక్రియ చిక్కుముడిగా ఉంది. చాలా మంది పేర్లు జాబితాల్లో లేవు. వాటిపై వెరిఫికేషన్ పేరుతో కాలయాపన సాగుతోంది. ఇలా అనేక వివాదాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు వాటిపై దృష్టి పెట్టలేదు. 4.20 లక్షల ఎకరాలకు సాగునీరు, 15 లక్షల ఎకరాలకు తాగునీరు అందించేందుకు ఉద్దేశించిన వెలుగొండ కలల సాకారంపైనే అందరి దృష్టి ఉంది. దీన్ని ఈ నెలలో ప్రారంభించడానికి అనేక సవాళ్లను అధిగమించాలి. సిఎం హామీ ఏ మేరకు నెరవేరుతుందో చూడాలి.

సత్ప్రవర్తన అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-గిద్దలూరు

ఖైదీలు ప్రతీ ఒక్కరు సత్ప్రవర్తన అలవర్చుకోవాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధానమ్మ అన్నారు. సోమవారం పట్టణంలోని సబ్ జైలులో గాంధీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీసారాధానమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఖైదీలతో మాట్లాడుతూ న్యాయవాదిని ఏర్పాటు చేసుకోలేని ఖైదీలకు ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. తప్పులు చేసి జైలుకు వెళ్లి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, అలాగే జైలు నుంచి విడుదలైన తర్వాత సత్ప్రవర్తనతో



ఖైదీలతో మాట్లాడుతున్న జూ.సివిల్ జడ్జి

సమాజంలో కలిసిపోయి ఉన్నత జీవితం గడపాలని అన్నారు. అనంతరం ఖైదీలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది కె.రవి ప్రకాష్ బాబు, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధు సూధనరావు, ఇంచార్జి సూపరెండేంట్ పి.రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-తర్లుపాడు

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మా ప్రాజెక్ట్ డైరెక్టర్ సూచనల మేరకు మండలంలోని మీర్జాపేట, నాగేళ్ళముడిపి, తాడివారిపల్లి, చెన్నారెడ్డిపల్లి, జగన్నాథపురం, తుమ్మలచెరువు, రాగసముద్రం, సూరేపల్లి, కేతగుడిపి, సీతానాగులవరం, తర్లుపాడు గ్రామ సచివాలయాలలో మహిళా సంఘ సభ్యులందరికీ పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత మీద అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో 100 మొక్కలు చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు ఎంపిటీసీ సభ్యులు కోఆప్షన్ సభ్యులు, జడ్పిటిసి, తర్లుపాడు వైద్యులు డాక్టర్ సింధుజ, విఓఎలు, మహిళా సంఘ సభ్యులు ఎక్కువ మొత్తంలో పాల్గొన్నారు.

నేటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి-పుల్లలచెరువు

పుల్లలచెరువులో నేటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల అభివద్ధి అధికారి మరియదాసు సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమం ఈ నెల 21వ తేది వరకు జరుగుతుందన్నారు. అనంతరం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానికంగా గల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ దాసు, ఎస్సై శ్రీహరి, ఈవోఆర్డి బాల్లునాయక్ తదితరులు పాల్గొన్నారు.

భూకబ్జా ముఠాలపై కఠినచర్యలు

(మొదటిపేజీ తరువాయి)

ఏ వ్యక్తి తేడా చూడకుండా విచారణ చేపట్టి బాధ్యులపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయాలపై విచారణకు సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని, విచారణ అధికారిగా దర్శి డిఎస్‌పిని జిల్లా ఎస్‌పి మలికాగర్గ్ నియమించారన్నారు. ఒంగోలు, కనిగిరి ఆర్డీవోలు, రిజిస్ట్రేషన్ డిఐజి కమిటీ సభ్యులుగా నియమించామని, ఈ విషయమై లోతుగా విచారణ జరపాల్సి ఉందన్నారు. అధికారులు, వ్యవస్థలలో సహకారం లేకుండా స్టాంపు పేపర్లు, దస్తావేజులు లేకుండా ఇటువంటివి జరగవని, ఇదంతా చైన్‌లా భావించి విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి-కొండపి

గ్రామాలలో, పట్టణాలలో ఉండే ప్రతి ఒక్కరు పరిసరాలు మనమే పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన ఆ గ్రామం, పట్టణంలో ఉండే వారు ఆరోగ్యంగా ఉంటారని కొండపి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు తెలిపారు. సోమవారం జరుగుమల్లి మండలం పచ్చవ గ్రామంలో స్వచ్ఛతా సేవా కార్యక్రమంలో వరికూటి అశోక్‌బాబు పాల్గొని రోడ్లు ఊడ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ తాడికొండ రామచంద్రరావు, బ్రహ్మయ్య, స్థానిక సర్పంచ్ కృష్ణ, మర్రిపూడి మండల కన్వీనర్ దద్దాల మల్లిఖార్జునరావు, గ్రామ నాయకులుతో పాటు మండలంలోని నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛతా సేవా కార్యక్రమంలో వరికూటి

ఎన్ఐఏ సోదాలు

(మొదటిపేజీ తరువాయి)

ఎన్ఐఏ అధికారులు తమ ఆధీనంలోకి తీసుకొని తనిఖీలు నిర్వహించారు. జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు రెండు బృందాలుగా వచ్చి రామిరెడ్డి ఇంటిని చుట్టుముట్టారు. ఉదయం ఏడు గంటలకే గ్రామంలోకి వచ్చిన ఈ బృందం అధికారులకు రక్షణగా బిఎస్ఎఫ్ కమాండోలు ప్రత్యేక వాహనంలో వచ్చారు. గతంలో మావోయిస్టు కార్యకలాపాల్లో రామిరెడ్డి, ఆయన భార్య ఇద్దరూ కీలకభూమిక పోషించినట్లు తెలుస్తోంది. గతంలో వైఎస్ఆర్ ప్రభుత్వంలో భార్యభర్తలు పోలీస్ అధికారులకు లొంగిపోయి గ్రామంలో దశాబ్దకాలంగా వ్యవసాయం చేసుకుంటూ.. జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఎన్ఐఏ అధికారులు తనిఖీలు చేశారు.

పుట్టావారిపాలెంలో..

సంతమాగులూరు: మండలంలోని పుట్టావారిపాలెం గ్రామంలో సోమవారం ఎన్ఐఏ అధికారుల తనిఖీలు కలకలం రేపాయి. గ్రామానికి చెందిన కెఎన్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ఓర్సు శ్రీనివాసరావు ఇంటికి ఉదయం ఆరు గంటల ప్రాంతంలో ఎన్ఐఏ ఇన్స్పెక్టర్ విశ్వదేవ్ ఆధ్వర్యంలో అధికారులు ఏఆర్ పోలీసులతో చేరుకున్నారు. శ్రీనివాసరావు అందుబాటులో లేకపోవడంతో ఆయన భార్య నాగేశ్వరమ్మ, కుమారుడు రవిచంద్రను విచారించారు. ముందుగా కుటుంబసభ్యుల మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం శ్రీనివాసరావు ఇంటిని, ఆయనకు చెందిన కష్ణవేణి ఎలక్ట్రికల్ షాప్‌లో అణువణువునా విస్తతంగా తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో అధికారులకు కుల నిర్మూలన పోరాట సమితి ప్రచార కరపత్రాలు, సభ్యత్వం నమోదు పుస్తకాలు, స్వాధీనపరుచుకున్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పంచనామా నిర్వహించి కుటుంబసభ్యుని సంతకం సేకరించారు. హైదరాబాద్ ఆఫీసుకు శ్రీనివాసరావు విచారణకు హాజరు కావలసిందిగా కుటుంబ సభ్యులకు యన్ఐఏ ఇన్స్పెక్టర్ విశ్వదేవ్ నోటీస్ అందజేశారు.

నిరుపయోగంగా గ్యాస్ క్రిమటోరియం

- ప్రారంభించి నాలుగు నెలలైనా ఉపయోగించని వైనం
- పేదలకు ఆర్థిక భారంగా చివరి మజిలి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

వాతావరణ కాలుష్యాన్ని నివారించి, తక్కువ ఖర్చుతో చనిపోయిన వారిని ఖననం చేయడానికి నిర్మించిన గ్యాస్ క్రిమటోరియం నిరుపయోగంగా మారింది. ప్రారంభించి దాదాపు నాలుగు నెలలు దాటినప్పటికీ ఉపయోగించ కుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పర్యావసానంగా పేదలకు చివరి మజిలి ఆర్థిక భారంగా మారింది. స్థానిక బస్టాండ్ పక్కన ఉన్న మహాప్రస్థానం శ్మశానం వాటిలో 14వ ఆర్థిక సంఘం నిధులు, కార్పొరేషన్ సాధారణ నిధులు రూ.2.2కోట్లు కేటాయించి గ్యాస్ క్రిమటోరియం నిర్మించారు. తక్కువ ఖర్చుతో మృతదేహాలను ఖననం చేయడం ఈ గ్యాస్ క్రిమటోరియం నిర్మాణం ప్రధాన ఉద్దేశం. ఉద్దేశంభాగానే ఉన్నా అధికారులు దాన్ని వినియోగించకపోవడం పట్ల పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం మహాప్రస్థానం శ్మశాన వాటికలో మృతదేహాలను కట్టెల ద్వారా ఖననం చేస్తున్నారు. ఇందుకు గాను సుమారు రూ.10వేలు వసూలు చేస్తున్నారు. పేద ప్రజలకు ఇది భారంగా మారింది. మహాప్రస్థానంలో స్థలం సమస్య కారణంగా మృతదేహాల



నిరుపయోగంగా ఉన్న గ్యాస్ క్రిమటోరియం

పూడ్చివేతను నిషేధించారు. దీంతో కాల్పులే చేస్తున్నారు. కాల్పుకు దాదాపు రూ.10వేలు వసూలు చేస్తుండటంతో పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గ్యాస్ క్రిమటోరియంలో మృతదేహాలను ఖననం చేస్తే అందులో సగం ఖర్చు మాత్రమే అవుతోంది. ఒక మృతదేహాన్ని దహనం చేయడానికి గ్యాస్ క్రిమటోరియంలో 19 కేజీల గ్యాస్ పడుతోంది. ఇతర కరెంటు, నిర్వహణ ఖర్చులు కలిపి రూ.5వేలు వసూలు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ నిర్వహణను కూడా ఈపాటికే శ్మశానవాటికలో కాల్పులు చేస్తున్న ఎట్టివాళ్లకే అప్పగించాలని నిర్ణయించారు. గ్యాస్ క్రిమటోరియం నిర్వహణపై వారికి ఇప్పటి వరకూ శిక్షణ ఇవ్వలేదు. మృతదేహాలను గ్యాస్ క్రిమటోరియంలో ఎలా దహనం చేయాలనే విషయంపై ఎట్టి వారికి శిక్షణ ఇప్పిస్తే ఉపయోగకరంగా ఉంటుంది. గ్యాస్ పరికరాలను అమర్చిన సంస్థ క్రిమటోరియం ప్రారంభం రోజు హడావిడి చేసి చేతులు దులుపుకుంది. ఇప్పుడు గ్యాస్ క్రిమటోరియం నిర్వహణకు సంబంధించి ఎట్టివారికి శిక్షణ లేకపోవడంతో ప్రారంభించినా దాన్ని నియోపయోగంగా పెట్టారని సమాచారం. మరోవైపు ఖనానానికి వసూలు చేయాల్సిన ఫీజు విషయంలోనూ అధికారులు నిర్ధిష్టతకు రానట్లు తెలిసింది. ఫీజు విషయంలో స్పష్టత ఇచ్చి అక్కడ బోర్డులు ఏర్పాటు చేయాలని పలువురు ప్రజా సంఘాల నాయకులు ఇటీవల మేయర్, కమిషనర్‌ను కలిసి వినతిపత్రాలు అందజేశారు. గ్యాస్ క్రిమటోరియంను వెంటనే అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే బోర్డులు ఏర్పాటు చేస్తామని చెప్పిన అధికారులు నేటికీ బోర్డులు ఏర్పాటు చేయలేదు. మరోవైపు మృతదేహాల కాల్పుల విషయంలో కూడా నిర్ధిష్ట ఫీజులతో ఎక్కడా బోర్డులు ఏర్పాటు చేయలేదు. దీంతో అక్కడ దోపిడీ కొనసాగుతోంది. మృతదేహాలను కాల్చేవారు తమ ఇష్టారీతిన ఫీజులు వసూలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి గ్యాస్ క్రిమటోరియంను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చి, చివరి మిజిలి భారం కాకుండా చూడాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

రాక్షస పాలనపై శాంతియుత పోరాటం : ఉగ్ర

ప్రజాశక్తి - కనిగిరి

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు వ్యతిరేకంగా, చంద్రబాబుపై జగన్ సర్కార్ పెట్టిన తప్పుడు కేసులను ఖండిస్తూ టిడిపి నాయకులు మౌన ప్రదర్శన నిర్వహించారు. జాతీయ జండాలు చేతబట్టి గాంధీజీ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం గాంధీ విగ్రహం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం అమరావతి గ్రౌండ్స్‌లో చంద్రబాబు రాజమండ్రి జైలులో చేస్తున్న నిరాహార దీక్షకు మద్దతుగా టిడిపి శ్రేణులతో సత్యమేవ జయతే నిరాహార దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ గాంధీజీ స్ఫూర్తితో ఆయన మార్గదర్శకంలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. వైసిపి రాక్షస పాలనపై శాంతియుతంగా పోరాటాన్ని కొనసాగించాలన్నారు. రాజస్తాన్ నుంచి తిరుమల వెళ్తున్న రాజస్తానీయులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీ భావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లు, నాయకులు పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, కాసు కష్ణరెడ్డి, రాచమళ్ల శ్రీనివాసులురెడ్డి,షేక్ జంషీర్ అహ్మద్, షేక్ ఫిరోజ్, కరణం అరుణ, వాజీదా, పార్వతి, దొరసాని, స్వప్న, ధనలక్ష్మి, తులసి, చిరంజీవి, బేరి పుల్లారెడ్డి, షరీఫ్, తిరుపాలు, గౌడ్, గుడిపాటి ఖాదర్, వెన్నా శ్రీను, రీటా ప్యాయజ్, అహ్మద్, బాలబాబు, సద్గురు, సుబ్బారెడ్డి, యలమంద, శ్రీరాములు, హజరత్, షఢ్రఖ్, రిజ్వాన్, సుభాని, లక్ష్మయ్య, జాన్సన్, నజీముద్దీన్, బ్రహ్మారెడ్డి, రెహ్మాన్, పాలూరి సత్యం నరసింహ, బాలకష్ణ, హరికష్ణ పాల్గొన్నారు. **చీమకుర్తి :** మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు అరెస్టును నిరసిస్తూ తెలుగు మహిళల ఆధ్వర్యంలో సోమవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షల్లో


పొదిలిలో దీక్షల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి

మువ్వావారిపాలెం,గోనుగుంట గ్రామాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు. సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే బిఎన్.విజయకుమార్ దీక్షా పరులకు నిమ్మరసం అందజేసి దీక్షలను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు చౌట శ్రీనివాసరావు, మన్నంప్రసాదు,గొల్లపూడి సుబ్బారావు, మద్దినేని హరిబాబు ,బొడ్డు రామారావు,పుట్టాబ్రహ్మయ్య,బొమ్మినేని రామాంజ నేయులు, యడ్లపల్లి రామబ్రహ్మం, సూరంపల్లి హనుమంతరావు ,రంపతోటి అంకారావు, లక్ష్మినరసయ్య, సర్పంచి రవి,గోనుగుంట సర్పంచి మోహన్ తదితరులు పాల్గొన్నారు. **పొదిలి :** ముఖ్యమంత్రి జగన్ తలుచుకుంటే రాష్ట్రపతిని, ప్రధానిని, అమిత్‌షాను కూడా జైలులో పెట్టించగల సమర్థుడని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి తెలిపారు. రాజమండ్రి జైలులో చంద్రబాబు నాయుడు నిర్వహిస్తున్న నిరసన దీక్షకు మద్దతుగా స్థానిక టిడిపి కార్యాలయం వద్ద సత్యేమేవ జయతే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసిపిని ప్రజలు సాగనంపుతారన్నారు. టిడిపి మహావృక్షమని దీన్ని పెకలించడం జగన్ వల్లకాదన్నారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండల, పట్టణ, కొనకొనమిట్ల మండలాల టిడిపి అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, ముల్లా ఖుర్దూస్, మోరబోయిన బాబూరావు, ఎఎంసి మాజీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య, టిడిపి నాయకులు కాటూరి నారాయణ ప్రతాప్, గునుపూడి భాస్కర్, అనిల్, నాయకులు తాతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కాటూరి శ్రీను, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ గౌస్ బాష, మౌలాలి, వీరిశెట్టి సురేష్, షేక్ మస్తాన్ వలి, పొపూరి నరేష్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు. **దర్శి :** చంద్రబాబు అరెస్టుకు నిరసనగా, రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబు నాయుడు చేస్తున్న నిరాహార దీక్షకు మద్దతుగా టిడిపి నాయకులు సత్యమేవ జయతే కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత స్థానిక కురిచేడు రోడ్డులో గాంధీజీ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే పాపారావు పూలమాలులు నివాళులర్పించారు. అనంతరం నిరాహార దీక్షను ప్రారంభించి సత్యమే గెలుస్తుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొటుకు రమేష్‌బాబు, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టిడిపి మండల అధ్యక్షుడు చిట్టే వెంకటేశ్వర్లు, బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, నాగులపాటి శివకోటేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, మాజీ ఎంపిపి మందలపు వెంకటరావు, నాయకులు కొండారెడ్డి, మారం రమేష్, వల్లపునేని సుబ్బయ్య, రమణయాదవ్, శోభారాణి, నాగరాజు, మధు తదితరులు పాల్గొన్నారు. **వేటపాలెం :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా మండల పరిధిలోని దేశాయిపేటలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాసిక వీరభద్రయ్య, బుద్ధి బసవచారి, బొగ్గుల పార్థసారధి , యర్రా శివ నాగమల్లేశ్వరి , కౌతరపు నాగేశ్వరి, గుత్తి వెంకట శివయ్య , మానికల శ్రీను, పథీలలిత, మోహన్ , రేణుక, ప్రసాద్, పిచ్చుక వెంకట సుబ్బారావు, దగ్గుపాటి వెంకటేశ్వర్లు, రాయుడు , ఉమ్మిటి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.


దర్శిలో దీక్షల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పాపారావు


వేటపాలెంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు


కనిగిరిలో దీక్షలకు మద్దతు తెలిపిన రాజస్థానీయులు


పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - రాచర్ల

మండల కేంద్రంమైన రాచర్లలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని ఎస్ఐ కష్ణ పావని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 36మద్యం బాటిళ్లనలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. దాడుల్లో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **శింగరాయకొండ :** అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఓ మహిళను అదుపులోకి తీసుకొని ఆమె వద్ద నుంచి 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎఎస్ఐ షేక్ మహబూబ్‌బాషా తెలిపారు. మండల పరిధిలోని కలికివాయి ఫ్లైఓవర్ వద్ద తానికొండ విజయలక్ష్మి అనే మహిళ మద్యం విక్రయిస్తుండగా ఆమెను అరెస్టు చేసి మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నట్లు ఎఎస్ఐ తెలిపారు. నిందితురాలిపై కేసు నమోదు చేసి కందురూరు కోర్టులో హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

ప్రజాశక్తి- వేటపాలెం

ఇసుక అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను వేటపాలెం ఎస్ఐ జి. సురేష్ సోమవారం స్వాధీనం చేసుకున్నారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుండగా ముందస్తుగా అందిన సమాచారం మేరకు 216 జాతీయ రహదారిపై వేటపాలెం బైపాస్ జంక్షన్ వద్ద కాపు కాసి పట్టుకున్నారు. అనంతరం ఇసుక ట్రాక్టర్లను పోలీసు స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి, దర్శి

స్థానిక కురిచేడు రోడ్డులోని వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు దర్శికి చెందిన యర్రం భూలక్ష్మీ కుటుంబ సభ్యులు సోమవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలను వృద్ధాశ్రమ నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి, రాజారెడ్డి, భూలక్ష్మీ కుటుంబ సభ్యులు, వృద్ధాశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణకు ఘన సన్మానం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ చింతాల నారాయణ చింతల మీదుగా రాజమండ్రి వరకు చేపట్టిన పాదయాత్ర సోమవారం దోర్నాల చేరుకుంది. ఈ సంధర్భంగా స్థానిక టిడిపి నాయకులు చింతాల నారాయణను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భట్టు సుధాకర్‌రెడ్డి, రమణారెడ్డి, బాషా, దానం, శ్రీనివాసుల, చెన్నారెడ్డి, జడి లక్ష్మయ్య, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడిగా సుబ్బయ్య

యర్రగొండపాలెం : యర్రగొండపాలెం నియోజకవర్గ ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడిగా చేదురి సుబ్బయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఎంఆర్‌పిఎస్ జిల్లా కో కన్వీనర్ గర్నపూడి వినయ్ కుమార్ అధ్యక్షతన ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు ఆదిమూలపు ప్రకాష్ చేతుల మీదుగా సుబ్బయ్యకు సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరి భరత్‌కు పీహెచ్‌డీ ప్రదానం

ప్రజాశక్తి - వేటపాలెం


పొన్నూరి భరత్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ సైన్స్ కళాశాల పరిధిలో రసాయన శాస్త్ర విభాగంలో పరిశోధనా గ్రంథాన్ని సమర్పించిన పొన్నూరి భరత్‌కు పీహెచ్ డిగ్రీని ప్రధానం చేశారు. విశ్వవిద్యాలయ రసాయన శాస్త్ర విభాగానికి చెందిన ఆచార్య డి రామచంద్రన్ పర్యవేక్షణలో 'ఐసోలేషన్ అండ్ క్వాంటిఫికేషన్ ఆఫ్ ఇమ్ ప్యూరిటీస్ ఇన్ స్పెసిఫైడ్ డ్రగ్స్ బై ద డెవలప్మెంట్ ఆఫ్ క్రోమోటోగ్రఫిక్ అండ్ స్పెక్ట్రోస్కోపిక్ మెథడ్స్' అంశంపై లోతైన పరిశోధనలు భరత్ జరిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో 19పరిశోధన పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా పరిశోధనల సమన్వయకర్త డాక్టర్ పి కిరణ్మయి, వర్సిటీ అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు భరత్ స్వగ్రామమైన వేటపాలెం మండలం రావూరుపేట గ్రామ ప్రజలు ఆయన తల్లిదండ్రులు పొన్నూరు రమేష్, సునీతకు సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. మరో ఆరు నెలల్లో భరత సోదరుడు వెంకట సురేంద్ర గుప్తా కూడా రసాయన శాస్త్రంలోని పీహెచ్‌డి పూర్తి చేయనున్నట్లు తెలిపారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న గంటా శ్రీనివాసరావు

సేవలోనే నిజమైన ఆనందం

ప్రజాశక్తి - చీరాల

ఆపదలో ఉన్న వారి అవసరాలు గుర్తించి చేయూత నందించడంలోనే నిజమైన ఆనందం ఉంటుందని పద్మ భాస్కర ఫౌండేషన్ చైర్మన్ గంట అనిల్ కుమార్ అన్నారు. పేదలకు సాయం చేయాలనే సంకల్పంతో పద్మ భాస్కర్ ఫౌండేషన్‌ను స్థాపించి ప్రతినెల 2న సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక జవహర్ నగర్‌లో నివాసం ఉంటున్న వల్లూరి శ్రీనివాసరావు గత నెలలో గుండెపోటుతో హఠాత్తుగా మృతి చెందారని ఆ కుటుంబం ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తన దృష్టికి రావడంతో వారికి ఆర్థిక సాయాన్ని సోమవారం అందజేసినట్లు తెలిపారు. ఆపద, అవసరాల్లో ఉన్న పేదవారికి సహాయం చేసేందుకు ప్రతి ఒక్కరూ సేవాగుణం కలిగి ఉండాలని అన్నారు. తనవంతుగా సహాయ పడాలనే ఉదేశ్యంతోనే తాను సేవా కార్యక్రమాలు చేస్తుఉన్నట్లు తెలిపారు. సమాజసేవలో ఈ తరం యువత ముందుండాలని కోరారు. వనమా జయకుమార్ పాల్గొన్నారు.


మీరాబీ(85)కి నివాళులర్పిస్తున్న బాలినేని శ్రీనివాసరెడ్డి

బాలినేని పరామర్శ

ప్రజాశక్తి - పర్చూరు

రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ మహబూబ్ బాషా తల్లి మీరాబి (85) పర్చూరులో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఆమె మృతదేహాన్నిసోమవారం సందర్శించి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మీరాబి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఆయన వెంట రాష్ట్ర హజ్ కమిటీ ఎస్ఎన్ జియావుద్దీన్, వైసిపి సీనియర్ నాయకులు లింగిశెట్టి రామాంజనేయులు, చిన్నగంజాం ఎంపిపి అంకమ్మరెడ్డి, మాజీ ఎంపిపి కొల్లా వెంకట్రావు, దగ్గుబాడు సర్పంచ్ రవీంద్రనాథ్ ఠాగూర్, రమణాయపాలెం మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, యద్దనపూడి హరిప్రసాద్ ఉన్నారు.

వివక్షను అరికట్టలేని ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి

◆ బిజెపి అధికారానికి వచ్చిన తర్వాత దళితులపై పెరిగిన దాడులు ◆ అరికట్టడంలో ఉదాసీనంగా ప్రభుత్వాలు ◆ కెవిపిఎస్ ఆవిర్భావ సభల్లో నేతలు

ప్రజాశక్తి - చీరాల

సమాజంలో నేటికీ దళితుల పట్ల వివక్ష, దాడులు, స్త్రీల మీద హింస, అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని, గతంలో ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసిన జస్టిస్ పున్నయ్య సంస్కరణలు అమలు జరగటం లేదని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ నాయకులు ఎల్ జయరాజు అన్నారు. అక్టోబర్ 2గాంధీ జయంతి నాడున కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆవిర్భవించిందని అన్నారు. కెవిపిఎస్ ఆవిర్భావం జరిగి నేటికీ 25 సంవత్సరంలైన సందర్భంగా స్థానిక ముక్కోణం పార్కు సెంటర్లో సోమవారం కెవీపీఎస్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి నలతోటి బాబురావు, వృత్తిదారుల సంఘం నాయకులు పి కొండయ్య, ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి యేసు రత్నం, పలువురు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కూడా ప్రభుత్వాలు సరిగ్గా అమలు చేయడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఎపీ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలకు మళ్లించిందని ఆరోపించారు. రూ.వేల కోట్లు ఖర్చు పెడుతున్నానని చెబుతున్న ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో నూకతోటి బాబురావు, దేవరపల్లి డేవిడ్, బక్కా జయరామి రెడ్డి, జె విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, బి సుబ్బారావు, డి నారపరెడ్డి, ఎస్‌జె చిరంజీవి, గుంపుల సుధాకర్, ప్రజా నాట్యమండలి నాయకులు పి కిరణ్, వెలనాటి కిషోర్, ఎ రామారావు పాల్గొన్నారు.


అడవిపల్లెలో జెండావిష్కరణ



చీరాలలో కెవిపిఎస్ జెండా ఆవిష్కరిస్తున్న నేతలు

బాపట్ల రూరల్ : కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆవిర్భావ దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. సూర్యలంక అడివి పంచాయతీ గిరిజన కాలనీలో కెవిపిఎస్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ బాపట్ల జిల్లా కన్వీనర్ కె శరత్ మాట్లాడుతూ సామాజిక ఉద్యమ పోరాటాల చరిత్ర కలిగిన సంఘం కెవిపిఎస్ అని, సంఘం ఏర్పడ్డ ఈ 24ఏళ్లలో రాజ్యం మరిచిన రాజ్యాంగపు హక్కులను దళితులకు అందించడం కొరకు, అంటరానితనం నిర్మూలన కొరకు ఎన్నో ప్రతిఘటనా పోరాటాలు నిర్వహించామన్నారు. జెండా ఆవిష్కరణలో కెవిపిఎస్ నాయకులు నాగేశ్వరరావు, శ్రీను, ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా అధ్యక్షులు పి మనోజ్ పాల్గొన్నారు.

అద్దంకి : సామాజిక న్యాయం, దళిత, గిరిజనుల హక్కుల కోసం జరిగే పోరాటంలో భాగంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని సిపిఐ నాయకులు కెవిల్డి ప్రసాద్, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు నక్కా కాంతారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎపి వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో దళిత గిరిజనుల పైన దాడులు పెరిగిపోయాయని అన్నారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. రోజుకొక అత్యాచారం, హత్యలు జరుగుతాయని అన్నారు. ఈ అంశాల్ని చట్టసభల్లో ప్రస్తావించకుండా మతాల మధ్య, ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతూ అధికారాన్ని కాపాడుకునే కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను నిరసిస్తూ సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిసెంబర్ 4న చలో పార్లమెంటు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కెవిపిఎస్ ఆవిర్భవించి 25 సంవత్సరాలు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొమరగిరి హనుమంతరావు,



అద్దంకిలో సంతకాల సేకరణ ప్రారంభిస్తున్న కెవిపిఎస్ నేతలు

బిఎస్‌పి నాయకులు మందా జోసెఫ్, సిఐటియు నాయకులు రావులపల్లి కోటేశ్వరావు, తన్నీరు రాజు, యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఇట్టా రామారావు, కందుల గంగాధర్, ఎస్‌కె పీరుసాహెబ్, బల్లికురవ మండల కెవిపిఎస్ నాయకులు గుర్రాల సింగరకొండ, పసుమర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గ్రేస్ ఫౌండేషన్ సేవలకు నంది అవార్డు

ప్రజాశక్తి - భట్టిప్రోలు


నంది అవార్డు అందుకున్న ప్రతినిధులు

మండలంలోని పల్లెకోనకు చెందిన గ్రేస్ ఫౌండేషన్ రెండు తెలుగు రాష్ట్రాల్లో చేస్తున్న సేవలకు గుర్తింపుగా పల్నాడు జిల్లా వినుకొండలో బంగారు నంది అవార్డును సోమవారం అందజేశారు. ఫౌండేషన్ అధినేత కైతేపల్లి సాలెంరాజ్, ఏపీ ఇంచార్జ్ అన్నం సురేష్ ఈ వార్డులు అందుకున్నారు. బెజవాడ చారిటబుల్ ట్రస్ట్, లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా రాష్ట్రస్థాయి భరతనాట్యం సమ్మేళనం, సమాజ సేవకులకు ఎక్సలెంట్ అవార్డు 2023లో భాగంగా సోమవారం 72మందికి ఈ అవార్డులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో లిటిల్ చాంప్స్ అకాడమీ చైర్మన్ బుచ్చేశ్వరరావు, వినుకొండ మున్సిపల్ చైర్మన్ దస్తగిరి షకీలా, మున్సిపల్ కమిషనర్ డి వెంకటేశ్వరరావు, ఎఎంసి చైర్మన్ బొత్తుల వెంకటేశ్వర్లు, సిఐఎస్ సాంబశివరావు, ఎఎంసి మాజీ చైర్మన్ గంధం బాలిరెడ్డి, రోటరీ అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న హ్యాండ్‌బ్యాగ్ అందజేత

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్


బ్యాగు అందజేస్తున్న కంట్రోలర్ షేక్ బాబు

చీరాలకు చెందిన మహిళ ఆర్టీసి బస్సులో పోగొట్టుకున్న హ్యాండ్ బ్యాగును అందజేసి కంట్రోలర్ షేక్ బాబు నిజాయితీని నిరూపించు కున్నారు. పసుపులేటి రాధ చీరాల నుండి తిమ్మసముద్రం వస్తూ ఊరు వచ్చేసరికి బ్యాగు బస్సులో మర్చిపోయి దిగారు. వెంటనే ఇంకొల్లు ఆర్టీసి బస్సు కంట్రోలర్ బాబుకు సమాచారం అందించారు. బస్సు వచ్చిన వెంటనే పరిశీలించగా హ్యాండ్ బ్యాగు బస్సులోనే ఉండటంతో ఆమెకు బ్యాగును అందించారు. బ్యాగులో వెండి వస్తువులు, నగదు ఉండటంతో ఊపిరి పీల్చుకున్నారు.

108 వాహనాల్లో ఉద్యోగ అవకాశాలు

ప్రజాశక్తి - చీరాల

బాపట్ల జిల్లాలో అరబిందో ఎమర్జెన్సీ 108వాహనాల్లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఇఎంటి) పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మేనేజర్ పి బాలకృష్ణ సోమవారం ప్రకటనలో తెలిపారు. జిఎన్ఎంబిఎస్‌సి లైఫ్ సైన్సెస్, బి ఫార్మసీ, బీఎస్సీ నర్సింగ్, డిఎంఎల్‌టి తదితర కోర్సులు చేసిన వారు ఈ పోస్టులకు అర్హులని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 6లోపు చీరాల ఏరియా ఆసుపత్రిలోని 108 కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు. మరిన్ని వివరాలకు 8309530078 ను సంప్రదించాలన్నారు.

జిఒ నెం.21ని రద్దు చేయాలి

ఆటో యూనియన్ సమావేశంలో సిఐటియు డిమాండ్

ప్రజాశక్తి - బాపట్ల


ఆటో యూనియన్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు శివాజీ

రవాణా రంగ కార్మికులకు గొడ్డలిపెట్టుగా ఉన్న జీవో నెంబర్ 21 రద్దు చేయాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ డిమాండ్ చేశారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన బాపట్ల జిల్లా ఆటో డ్రైవర్ల యూనియన్ విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆటో వర్కర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. భారీగా పెంచిన ఫీజులు, పెనాల్టీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6న చలో విజయవాడ, ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఇన్సూరెన్సుకు అదనపు చెల్లింపులు పెరిగిపోయాయని అన్నారు. రవాణా రంగాన్ని ఆదాయ వనరుగా భావించి ప్రభుత్వాలు అధికంగా వసూళ్ల చేస్తున్నాయని అన్నారు. పదేళ్ల కాలంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు రెట్టింపు అయ్యాయని అన్నారు. మోటార్ వాహన చట్ట సవరణ చేసి, రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 21తీసుకురావడంతో చిన్న చిన్న పొరపాట్లకు ఆటో డ్రైవర్లకు తీవ్రమైన శిక్షలు విధిస్తున్నారని అన్నారు. 304/ఎ వంటి ప్రమాదకరమైన సెక్షన్లు బనాయించి జైలుకు పంపుతున్నారని అన్నారు. రోడ్ టాక్స్, గ్రీన్ టాక్స్ పేరుతో ఇష్టానుసారంగా పన్నులు వసూలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో రహదారి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. ప్రధాన రహదారులు గుంటలమయంగా మారడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని అన్నారు. దీంతో వాహనాల నిర్వహణ కష్ట సాధ్యమవుతుందన్నారు. మరోపక్క ఫీజులు పెనాల్టీలు పెంచడంతోపాటు, మోటారు విడిభాగాల ధరలు పెంచిందని అన్నారు. ఈ చలానాల పేరుతో జీవో నెంబర్ 21అమలు చేయడంతో భారీగా కేసులు రాస్తున్నారని అన్నారు. వాహనాలు రోడ్లపై నడపలేని పరిస్థితి ఎదురైందని అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పించకుండా, స్వయం ఉపాధి పొందుతూ, ప్రైవేటు ఫైనాన్స్ వద్ద అప్పులు తీసుకొని అధిక వడ్డీలు చెల్లిస్తూ అరకొర సంపాదనతో జీవనం సాగిస్తున్న వారిపై వివిధ రకాల పెనాల్టీలు వేయడం సరికాదన్నారు. ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఆటోలతో ఉపాధి పొందుతున్న వారిపై మరిన్ని భారాలు మోపితే రవాణా రంగ కార్మికులకు పోరాటం తప్ప మరో మార్గం లేదన్నారు. అందుకోసం అక్టోబర్ 6న విజయవాడ అలంకార్ సెంటర్లో జరిగే మహాధర్నాలోఆటో డ్రైవర్లు, వర్కర్లు పాల్గొనాలని కోరారు. సమావేశానికి ఎం బుచ్చిరాజు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు గోపి, భాగ్యరాజు, సీతారామయ్య, రాంబాబు, సిఐటియు నాయకులు శరత్ పాల్గొన్నారు.



సంతకాలు సేకరిస్తున్న నాయకులు

చలో ఢిల్లీని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-సంతనూతలపాడు

దళిత హక్కుల సామాజిక న్యాయం కోసం డిసెంబర్ 4న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సంతనూతలపాడు మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని సంతకాల సేకరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత రాష్ట్రపతికి సమర్పించేందుకు సంతకాల సేకరణ చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలయినా దళిత సామాజికవర్గాలు ఇంకా వివక్షకు గురవుతున్నాయన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలుజరపటంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధి చూపటం లేదన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు, కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులను అమలు చేయడం లేదని, సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళిస్తున్నారని, మొత్తం 21 డిమాండ్ల సాధన కోసం జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఈదర సుబ్బారావు, అన్నవరపు శేషారావు, కెవిపిఎస్ నాయకులు టి.ప్రభుదాసు, పి.శ్రీమన్నారాయణ, సుబ్రమణ్యం, శ్యామ్, జార్జి, సుబ్బారావు పాల్గొన్నారు.



మొక్కలు పంపిణీ చేస్తున్న పీడీ రవికుమార్

పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు

డిఆర్‌డిఎ వైఎస్సార్ క్రాంతి పథం పీడీ రవికుమార్

ప్రజాశక్తి-మద్దిపాడు

ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని డిఆర్‌డిఏ వైఎస్సార్ క్రాంతి పథం ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.రవికుమార్ అన్నారు. మండల పరిధిలోని దొడ్డవరం గ్రామంలో సోమవారం గాంధీజీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా హరిత ప్రకాశం కింద స్వయం సహాయక సంఘ సభ్యులకు మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం వాటర్ ప్లాంట్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా టి.రవికుమార్ మాట్లాడుతూ కలెక్టర్ పిలుపు మేరకు హరిత ప్రకాశం కార్యక్రమం కింద జిల్లాలోని స్వయం సహాయక సంఘాలు సభ్యులందరూ కనీసం ఒక్కో మొక్క నాటాలన్నారు. అలాగే మొక్కలను సంరక్షించి పెంచాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుబ్బారావు, ఏ.పి.యం బి.నరేంద్రకుమార్, పంచాయతీ సెక్రటరీ అజయ్ కీర్తి, సీసీ మోహన్ రావు, డిజిటల్ అసిస్టెంట్ వెంకటేష్, విఓఏ జయమ్మ పాల్గొన్నారు.

'పాదయాత్ర' బాధ్యత పెంచింది..

పూర్వ కలెక్టర్ విజయ్‌కుమార్

ప్రజాశక్తి-టంగుటూరు

ఐక్యత విజయపథం పాదయాత్ర తమపై మరింత బాధ్యత పెంచిందని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రయత్నం చేస్తామని పూర్వపు ఐఏఎస్ అధికారి విజయ్‌కుమార్ అన్నారు. ఐక్యత విజయపథం యాత్రలో భాగంగా టంగుటూరు చేరుకున్న నేపథ్యంలో శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సోమవారంతో 50వ రోజు మరియు 900 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా శిలాఫలకం ఆవిష్కరణ చేశారు. అనంతరం బస్టాండు సెంటర్‌లో డాక్టర్ అంబేద్కర్, పూలే, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు నివాళులర్పించారు. పురం సెంటర్ అంబేద్కర్ నగర్, అరుంధతి నగర్ మీదగా అనంతవరం గ్రామం వరకు యాత్ర నిర్వహించారు. యాత్రలో విజయశ్రీ, సమన్వయ కర్త గోపి, స్థానిక అంబేద్కర్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై అక్రమ కేసులు ఎత్తేయాలి..

ప్రజాశక్తి-టంగుటూరు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టనున్న నిరాహార దీక్షకు సంఘీభావంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తూర్పునాయుడుపాలెంలో టిడీపీ నాయకులు నిరాహార దీక్షకు దిగారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరం వద్దకు కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని మహాత్మాగాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే స్వామి నివాళులర్పించారు. అనంతరం దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. అవినీతి వైసీపీ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో తూర్పునాయుడుపాలెం సర్పంచ్ తల్లపనేని రవికుమార్, మండల టిడిపి అధ్యక్షులు కామని విజయకుమార్, టీడీపీ నాయకులు దామచర్ల పిచ్చన్న, పాతూరి వెంకటేశ్వర్లు, ఈదర ప్రభాకర్, బొజ్జా శ్రీనివాసులు, మేడికొండ రవీంద్ర, మేడికొండ శ్రీను, మహిళలు అధిక సంఖ్యలో హాజరై.. దీక్షకు మద్దతు ప్రకటించారు.

సూరారెడ్డిపాలెంలో..

చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మండలంలోని సూరారెడ్డిపాలెంలో ఉపసర్పంచి మొలకలపల్లి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ టిడిపి నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై నిరసన దీక్షకు సంఘీభావం ప్రకటించారు.

నిరాహార దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే స్వామి



దీక్షలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే స్వామి

శింగరాయకొండ: తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా గాంధీ జయంతి సందర్భంగా టిడిపి నాయకులు రిలే నిరాహారదీక్షకు దిగారు. శింగరాయకొండతో పాటు జరుగుమల్లి మండల కేంద్రాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వేల్పుల సింగయ్య చీమకుర్తి కృష్ణ కూనపురెడ్డి వెంకటసుబ్బారావు, షేక్ సంధానిభాష, మించల బ్రహ్మయ్య, షేక్.సనాఉల్ల పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మండలంలోని చదలవాడలో మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్యచౌదరి సోమవారం దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. దీక్షకు మాజీ ఎమ్మెల్యే విజయ్‌కుమార్, జనసేన నేత, మాజీ జడ్పీ ఛైర్‌పర్సన్ ఈదర హరిబాబు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ , బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు మన్నం ప్రసాద్, బాపట్ల పార్లమెంట్ సెక్రటరీ తన్నీరు శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు తేళ్ళ మనోజ్‌కుమార్, ఎస్ఎన్‌పాడు మండల అధ్యక్షులు మద్దినేని హరిబాబు, చీమకుర్తి మండల అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, బొమ్మినేని రామాంజనేయులు, జనసేన మండల అధ్యక్షులు భూపతి మురళి, ఎంపీటీసీ కృష్ణ పాల్గొన్నారు.



నాగులుప్పలపాడులో దీక్షల్లో పాల్గొన్న నాయకులు

మహాత్మునికి ఘన నివాళి

ఘనంగా గాంధీ జయంతి

ప్రజాశక్తి-శింగరాయకొండ

గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని మూలగుంటపాడు గ్రామ సచివాలయంలో సోమవారం గాంధీజీ చిత్రపటానికి మూలగుంట పాడు సర్పంచ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ బత్తుల శివరామిరెడ్డి పూలమాల వేసి.. నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని నేడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేరుస్తున్నారని, ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో శ్రీవరాహలక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన పాలక మండలి సభ్యులు చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు సన్స్, ఎండిఓ షేక్ జమీఉల్లా పాల్గొన్నారు. శానంపూడి గ్రామపంచాయతీలో సర్పంచ్ బల్లికురవ బ్రహ్మయ్య, శింగరాయకొండ గ్రామ పంచాయతీలో ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు. కనుమల్ల గ్రామపంచాయతీలో ఎంపీపీ కట్ట శోభారాణి ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి.. గ్రామంలో మొక్కలు నాటారు. సోమ రాజుపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ యన్నబత్తిన సరోజనమ్మ, యుఆర్‌డి సుధాకర్, చిమట సుధాకర్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారు.

స్మార్ట్‌జన్‌లో..

శింగరాయకొండలోని స్మార్ట్‌జన్ గ్లోబల్ స్కూల్‌లో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎంసీఎస్ శాస్త్రి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులు మహాత్మాగాంధీ, ఇతర జాతీయ నాయకుల వేషధారణలతో అలరించారు. ఈ సందర్భంగా లాల్‌బహుదూర్‌శాస్త్రికి కూడా నివాళులర్పించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.గీతారాణి, ఛైర్మన్ పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: గాంధీజీ స్ఫూర్తిప్రదాత అని ఎంపిపి నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి దంపతులు పేర్కొన్నారు సోమవారం మండలకేంద్రమైన నాగులుప్పలపాడులోని ఎంపిపి క్యాంపు కార్యాలయంలో గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సచివాలయ గ్రేడ్-5 కార్యదర్శులను డిడిఓ బాధ్యతలు అప్పగిస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాయపుడి ఎలిన్‌కుమార్ ఆధ్వర్యంలో సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి యాదాల రత్నభారతి, లీడ్‌క్యాప్ రాష్ట్ర డైరెక్టర్ కంచర్ల సుధాకర్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు పల్లెర్ల అంజిరెడ్డి, వినోదరాయిని పాలెం సర్పంచ్ ఘట్టమనేని అశోక్, ఎంపిటిసి పొద పవన్ పాల్గొన్నారు.



శింగరాయకొండలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్

కొత్తపట్నం: కొత్తపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు లంకపోతు అంజిరెడ్డి ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ వెలుగు ఏపిఎం రజియాసుల్తానా, జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరి బోర్డ్ ఛైర్మన్, ఎంపీటీసీ ఈతముక్కల రవీంద్రరెడ్డి, ఎంపీడీవో పి.సుజాత, ఈఓఆర్‌డి బాలచెన్నయ్య పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: మండలంలోని హెచ్. నిడమానూరులో జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని కూనం రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్.సి.సి విద్యార్థులు స్వచ్ఛాంజలి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్.సి.సి ట్రూప్ సెకండ్ ఆఫీసర్ నన్నెబోయిన వెంకటప్పయ్య, 34 ఆంధ్ర బెటాలియన్ ఒంగోలు సుబేదార్ మేజర్ పుష్పరాజ్ పాల్గొన్నారు.

మద్దిపాడు: మండల కేంద్రమైన మద్దిపాడులోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వాకా అరుణా కోటిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండవ అప్పారావు, సిహెచ్.వి. సుబ్బారావు, ఏ.ఓ వాకా కోటిరెడ్డి, బొమ్మల దేవదాసు, గుడ్డపాతల రవి, మజీద్ మాస్టారు, షేక్ మూసా, పిట్టల ఆంజనేయులు, విల్సన్, బెజవాడ శ్రీరామ మూర్తి, మొరబోయిన సంజీవరావు, మందా చిన్న, పైడిపాటి వెంకటరావు, బొమ్మల రామాంజనేయులు, కతిప్పారెడ్డి కోటిరెడ్డి పాల్గొన్నారు.

ఒంగోలు: స్థానిక గద్దలగుంట గాంధీ బొమ్మ సెంటర్లో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. గద్దలగుంట గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షులు కొల్లా నాగేశ్వరరావు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి.. నివాళులర్పించారు. కార్యక్రమంలో కాటా నాగేశ్వరరావు, జల్లిపల్లి పాపారావు, ఓగిరాల రాధాకష్ణమూర్తి, సుబ్బారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కొల్లా నాగేశ్వరరావు



ఫిల్టర్ బెడ్, సంపు ప్రారంభిస్తున్న రోటరీ ప్రతినిధులు

ఫిల్టర్ బెడ్ ప్రారంభం

ప్రజాశక్తి - పర్చూరు

కారంచేడు మండలం ఆదిపూడిలోని వాటర్ ప్లాంట్ అవసరాల మేరకు పర్చూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రూ.5లక్షల నిధులుతో ఫిల్టర్ బెడ్ –సంపు నిర్మాణం పూర్తి చేశారు. వీటిని రోటరీ 3150పూర్వపు జిల్లా గవర్నర్ అన్నే రత్న ప్రబాకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షుడు నాగభైరు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగండ్ల నాగరాజు మాట్లాడుతూ వాటర్ ప్లాంట్ స్థాపించిన ఏడు సంవత్సరంల నుండి నిరంతరాయంగా మంచినీరు అందిస్తున్న రోటరీ క్లబ్‌ను ప్రశంసించారు. పర్చూరు మండలం నాగులపాలెంలో నేటి నుండి మంచినీరు ఇవ్వటం ప్రారంభించామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పంబి సదానందరెడ్డి, పాబోలు ఉదయ్ భాస్కర్, గడ్డిపాటి శ్రీనివాసరావు, రావి సత్య నారాయణ, కొల్లా నరేంద్ర కుమార్, తెళ్ల రమేష్ చంద్ర, దండా శ్రీనివాసరావు, పాబోలు వెంకన్న, కోట శ్రీనివాసరావు, తోకల కృష్ణమోహన్, కాస అశోక్ కుమార్, ఎవి కృష్ణరావు, కొల్లా కొండల రాయుడు పాల్గొన్నారు.

బీడుగా మారిన మాగాణి భూములు

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని కొప్పరం పంచాయతీకి చెందిన ఇరిగేషన్ చెరువు కింద మాగాణి భూములు సాగు చేస్తున్న రైతుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. ఈ చెరువు కింద ఏటా 300ఎకరాలకుపైగా మాగాణి భూమి సాగవుతుంది. కొప్పరం, బండివారిపాలెం, చవిటిపాలెం గ్రామాలకు చెందిన సన్న, చిన్న కారు రైతులు మాగాని సాగు చేస్తుంటారు. అయితే చెరువులో ఉన్న నీరు కాస్త చేపలు పట్టుకునేందుకు సంబంధిత గుత్తేదారుడు తొలగించి చేపలు పట్టుకున్నారు. ఇప్పుడు చెరువులో చుక్కనీరు లేదు. సాగరు నీటితోనైనా చెరువును నింపుదామంటే ఇంతవరకు మేజర్ కాలువల ద్వారా నీరు రాలేదు. సరైన వర్షాలు లేక చెరువు నిండలేదు. ఖరీఫ్ పంట సాగు కూడా పోయింది. దీంతో రైతులకు దిక్కుతోచని పరిస్థితి ఎదురైంది. ఏటా ఇదే కాలంలో వరి సాగులో కలుపును కూడా తీసేవారమని రైతులు అంటున్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగుకు వ్యవసాయ అధికారులు కూడా సూచనలు ఇవ్వడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



పోషకాహార అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

పోషకాహారంపై అవగాహన


ప్రజశక్తి - చీరాల

ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ అనుబంధంగా ఉన్న బాపట్ల డాక్టర్ ఎన్‌టిఆర్ ఆహార విజ్ఞాన, సాంకేతిక కళాశాల ఆధ్వర్యంలో కావూరివారిపాలెంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం సోమవారం నిర్వహించారు. గ్రామంలోని మహిళలకు, స్వయం సహాయక సంఘాలకు, డ్వాక్రా మహిళలకు చిరుధాన్యాలతో విలువ ఆధారిత పదార్థాలు తయారుచేసే విధానాన్ని వివరించారు. రాగి లడ్డు, వివిధ రకాల చిరుధాన్యల మిశ్రమాలతో చపాతీ, శిశువు పోషకాహారంతో సెరెలాక్ చేసే విధానాన్ని వివరించారు. ఇంటి వద్దనుండే వ్యాపారులుగా మారవచ్చని చెప్పారు. వీటితో పాటు కూరగాయలతో సాస్ చేసి వాటి కాలవ్యవధిని పెంపొందించవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ డాక్టర్ విమలా బీరా, డాక్టర్ బ్లేస్సి సాగర్, పిడి డాక్టర్ ఫనీంద్ర కుమార్ పాల్గొన్నారు.

వాడవాడలా మహాత్మునికి ఘన నివాళి



మహాత్మునికి నివాళి అర్పిస్తున్న ఎంఎల్ఏ కోన రఘుపతి



మహాత్మగాంధీకి నివాళి అర్పిస్తున్న ఎంపి మోపిదేవి

ప్రజాశక్తి - రేపల్లె

దేశం అభివృద్ధి చెందాలంటే గ్రామాలు అభివృద్ధి చెందాలని గాంధీజీ సూచించిన విధంగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా స్థానిక వైసిపి కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ చైర్మన్ కట్ట మంగా, వైస్ చైర్మన్ తూనుగుంట్ల కాశీ విశ్వనాధ గుప్తా, గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.

భట్టిప్రోలు : మహాత్మా గాంధీ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ భట్టిప్రోలు సెక్టార్ పరిధిలోని ఐలవరం శివాలయం వద్ద గల గాంధీజీ విగ్రహానికి అంగన్వాడీ కార్యకర్తలు పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ, జడ్పిటిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక పంచాయతీ ఆవరణలో గాంధీ చిత్రపటానికి సర్పంచ్ ధారా రవికిరణ్మయి, ఉపసర్పంచ్ బుర్లె రాంప్రసాద్, పోలీస్ స్టేషన్లో ఎస్సై అంబటి చంద్రశేఖర్ నివాళులర్పించారు.

వేటపాలెం : స్థానిక సారస్వత నికేతనం గ్రంథాలయాన్ని మహాత్మా గాంధీ సందర్శించిన నాటిజ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శాంతినికేతన్ మహిళా మండలి అధ్యక్షురాలు గుమ్మడి సుశీల, పట్టబద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి సుబ్బారావు, జడ్పిటిసి బండ్ల తిరుమల దేవి, బండ్ల బాబు, గొడవర్తి రామకృష్ణ, ఊటుకూరి కోటి స్వామి గుప్తా, సారస్వత నికేతనం ట్రస్టు సభ్యులు కాకరపర్తి శ్రీనివాస్, చంద్రమోహన్, లైబ్రేరియన్ వల్లి దేవసేన, మాజేటి వెంకట సుబ్బారావు, తాతా శ్రీనివాసరావు, శ్రీరామ్ గోవర్ధనరావు, గాయత్రి, అంబిక, సునీత, శ్రీనివాస్, నాని పాల్గొన్నారు.



గాంధీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఎంఎల్‌సి సునీత

బాపట్ల రూరల్ : స్వాతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ వారిపై అహింసా ఆయుధంతో దేశానికి స్వాతంత్రం ప్రసాదించిన మహాత్మా గాంధీ చూపిన మార్గం జీవన గతికి సోపానమని ఎంఎల్ఏ కోనా రఘుపతి అన్నారు. గడియార స్తంభం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో మహాత్మా గాంధీ 154వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ పటానికి పూలమాలల వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ అసోసియేట్ డీన్ రవిబాబు, ఓఎస్ఎ డాక్టర్ ఆర్ గణేష్ బాబు, కళాశాల అధ్యాపకులు కెవిఎస్ రామిరెడ్డి, ఎం మాధవ, డాక్టర్ బి శ్రీనివాసులురెడ్డి, డాక్టర్ బి హరిబాబు, డాక్టర్ లావణ్య పాల్గొన్నారు.

బాపట్ల : స్థానిక గడియారస్థంభం సెంటర్లోని మహాత్మా గాంధీ విగ్రహనికి టిడిపి నాయకులు పూల మాలలు వేసి నివాళులార్పించారు. అనంతరం చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా టిడిపి ఇన్చార్జి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో నల్ల రిబన్లు మూతికి ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో గోలపల శ్రీనివాసరావు, ఏపూరి భూపతిరావు, ఆంధ్రెయ, నక్కల వెంకటస్వామి, మద్దాల ముసలయ్య పాల్గొన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గంటా అంజిబాబు ఆధ్వర్యంలో మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు నివాళులర్పించారు. కార్యక్రమంలో శంకర్ రెడ్డి, బక్కా రోశయ్య, ఎస్‌విఆర్ కుమార్, శీలం సాగర్, నక్కల రాంబాబు, ముత్తయ్య, దండే రేణుక, గడ్డం ఇసాక్ పాల్గొన్నారు. మహాత్ముని ఆశయ సాధనకు కృషి చేయాలని సమాజవాది పార్టీ జిల్లా అధ్యక్షుడు మేధా శ్రీనివాసరావు అన్నారు. కార్యక్రమంలో అంజుమన్ కమిటీ కార్యదర్శి అబ్దుల్ కరీం, ఎనుముల భాస్కర్ గౌడ్, దాసరి శ్యామ్ లివింగ్ స్టన్, మద్దిబోయిన తాతయ్య, మోర్ల చినవెంకటేశ్వరరావు, గండికోట వెంకటరావు, పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, కె శరత్, రాము, నాగరాజు, దర్శి భాస్కరరావు, గండూరి బ్రహ్మం పాల్గొన్నారు.

సంతమాగులూరు : స్థానిక విద్యా వనరుల కేంద్రంలో గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. చిత్రపటాలకు పూల దండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంఈఓ వేమవరపు కోటేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి త్యాగాలను కొనియాడారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శివకుమార్ గాంధీ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వలి ఖాన్, ముస్తఫా పాల్గొన్నారు.


పర్చూరు : మహాత్మా గాంధీ 154వ జన్మదిన సందర్భంగా కొట్లబజార్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మామిడిపాక హరి ప్రసాదరావు, దేవ తోటసుందరయ్య, కృష్ణంశెట్టి బసవరాజు, కోట శ్రీనివాసరావు, శ్రీరామ్ వెంకట సుబ్బారావు, బాపనపల్లి భాస్కరరావు, యద్దనపూడి హరిప్రసాదరావు, దండా రామాంజనేయులు, పేర్ని హరిప్రసాదరావు, షేక్ మీరాస, వంగిశెట్టి గోవిందరాజులు, బాపనపల్లి భాస్కరరావు, తవ్వ బావున్నారావు, బాలాజీ, రవి, మామిడిపాక కిరణ్ కుమార్ పాల్గొన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. వైసిపి మండల కన్వీనర్ కటారి అప్పారావు, సర్పంచ్ భర్త మల్లా శ్రీనివాసరావు, కంచనపల్లి రమేష్, మాజీ ఉపసర్పంచ్ గాదె సురేష్, కోటా హరిబాబు, కోటా శ్రీనివాసరావు, ఆకుల హేమంత్, లంకా శివ, రావువారి ప్రసాద్, గోగుల శ్రీను, గోగుల పూర్ణ, కటారి ప్రసన్న, తులసీ సునీల్, కో ఆప్షన్ మెంబర్ కాలేషా, తులసీ సుబ్రమణ్యం, మల్లంపాటి చెంచు బాబు, వైస్ ఎంపిపి పాలేటి వీరయ్య, కొత్తపాలెం సర్పంచ్ సంపూర్ణమ్మ, వైస్ సర్పంచ్ శివారెడ్డి, పంచాయితి కార్యదర్శి కొసన సత్యనారాయణ పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్ : కొట్లబజారులోని గాంధీ విగ్రహానికి ది ఇంకొల్లు మండల హెల్త్ ఫస్ట్ ఎయిడర్స్ వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయవాది బొర్రా రామకృష్ణ పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సొసైటి అధ్యక్షులు రావినూతల శ్రీనివాసరావు, గ్రామీణ వైద్యులు బెల్లంకొండ నాగజ్యోతి, నాగేశ్వరరావు, రాఘవరావు, షేక్ బాషా, కోట శివరాంప్రసాద్ పాల్గొన్నారు.

అద్దంకి : మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా సృజన సాహిత్య సమావేశం స్థానిక శ్రీ కాళికా సమేత కమటేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం నిర్వహించారు. డాక్టర్ యు దేవపాలన అధ్యక్షత వహించారు. పసుమర్తి చిన్న కోటయ్య, అనిల్ కుమార్ సూరి కవి సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ కవి ఇలపావులూరి సుబ్బారావు, డివిఎం సత్యనారాయణ, నారాయణం బాలసుబ్రమణ్యం, జాగర్లమూడి ప్రతాప్, లక్కరాజు శ్రీనివాసరావు, ఇలపావులూరి శేష తల్పసాయి, మహమ్మద్ రఫీ, సీతారామ శర్మ కోటేశ్వరరావు, సంక బాబు, అనంతు నాగేశ్వరరావు, రోటరీ బాధ్యులు చిన్ని మురళీకృష్ణ, జి వీరయ్య, భువనేశ్వరి పాల్గొన్నారు.

చీరాల : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు, డిప్యూటీ తహసీల్దార్ పీకా సురేష్ బాబు, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ దేవతోటి అర్జున్, విఆర్ఓలు కళ్యాణ్, వీరాస్వామి, కృష్ణా రెడ్డి పాల్గొన్నారు. సేయింటన్స్ ఎన్‌సిసి విద్యార్థుల ఆధ్వర్యంలో పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఎన్సిసి విద్యార్థులు స్థానిక నల్ల గాంధీ బొమ్మ సెంటర్లోని గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. నల్లగా ఉంది బొమ్మ సెంటర్లోని గాంధీ విగ్రహానికి ఎమ్మెల్సీ పోతుల సునీత పూలదండలు వేసి సోమవారం నివాళులర్పించారు. ఆమె వెంట మాజీ కౌన్సిలర్ మల్లెల బుల్లి బాబు పాల్గొన్నారు. అహింసా సిద్దాంతంతో స్వాతంత్ర్య ఉధ్యమాన్ని నడిపిన మహనీయుడు గాంధీజీ అని టిడిపి ఇన్చార్జ్ ఎంఎం కొండయ్య అన్నారు. నల్లగాంధీ సెంటర్లోని గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి నివాలర్పించారు. ఆయన వెంట టిడిపి నాయకులు డేటా నాగేశ్వరరావు, కౌతవరపు జనార్ధన్, సురేష్, సుధాకర్ పాల్గొన్నారు.

కొల్లూరు : మండలంలోని తోకలవానిపాలెం పంచాయతీలో సర్పంచి టీ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం కోసం కృషి చేయాలని కృష్ణమోహన్ అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జీ శ్రీనివాసరావు, వాగోలు శ్రీనివాసరావు, వి పోతురాజు, ఎ రమేష్, పంచాయతీ గుమస్తా వి కోటేశ్వరావు పాల్గొన్నారు.



గాంధీకి నివాళి అర్పిస్తున్న సర్పంచి కృష్ణమోహన్

వేతనాలు ఇప్పించాలని గాంధీకి వినతి

ప్రజాశక్తి - అద్దంకి

సమగ్ర శిక్షణ కేజీబీవీలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సమగ్ర శిక్షణ కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు ఎం రమేష్, టి శ్రీనివాసరావు అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని గాంధీజీ విగ్రహానికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జేఏసీ ఆధ్వర్యంలో అందజేశారు. సమగ్ర శిక్షణ కేజీబీవీ ఓపెన్ చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. రవాణా చార్జీలు, పని భారంతో ఉద్యోగులు అల్లాడిపోతున్నారని అన్నారు. అధికారులకు ఎన్ని వినతులు చేసినా ఫలితంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కారుణ్య నియామకాలు చేపట్టాలని అన్నారు. మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ సెలవులు మంజూరు చేయాలన్నారు. ప్రతినెలా ఒకటో తేదీకి వేతనాలు చెల్లించాలని కోరారు. వేతనాల కోసం సంవత్సరానికి సరిపడా బడ్జెట్ ఒకేసారి విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో హరికృష్ణ, ఎన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చేనేతను పరిరక్షించాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

చేనేత రంగం పరిరక్షించేందుకు మహాత్మా గాంధీ ఎన్నో కలలు కన్నారని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిల్లలమర్రి బాలకృష్ణ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా భట్టిప్రోలులో నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక రథం సెంటర్లో గాంధీజీ విగ్రహానికి నులు దండ వేసి నివాళులర్పించారు. బ్రిటిష్ వస్త్రాలను బహిష్కరించాలని, స్వదేశీ వస్త్రాలను వినియోగించాలని గాంధీజీ ఇచ్చిన పిలుపు చేనేతకు జీవం పోసిందన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిల్లు వస్త్రాలను ప్రోత్సహిస్తూ చేనేతరంగాన్ని నిర్వీర్యం చేశాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రెండు లక్షలకుపైగా చేనేత కార్మికులు పనిచేస్తుంటే కేవలం 80వేల మగ్గాలకు మాత్రమే నేతన్న నేస్తం అమలు చేస్తూ గొప్పలు చెప్పుకుంటుందని ఆరోపించారు. చేనేత రంగంలో పని చేసే కార్మికులు అందరికీ నేతన్న నేస్తం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు మురుగుడు సత్యనారాయణ, గొట్టుముక్కల బాలాజీ, బట్టు నాగమల్లేశ్వరరావు, దీపాల సత్యనారాయణ, దొంతు కోటేశ్వరరావు, బట్టు రాము, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో నిరసన దీక్షలు



అద్దంకి దీక్షాశిభిరంలో ఎంఎల్‌ఎ గొట్టిపాటి రవికుమార్



రేపల్లె దీక్షా భిశిరంలో ఎంఎల్‌ఎ అనగాని సత్యప్రసాద్



చీరాల దీక్షా శిభిరంలో టిడిపి ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య

ప్రజాశక్తి - అద్దంకి

జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని అసమర్ధ ప్రభుత్వం ఎమర్జెన్సీ పాలనను సాగిస్తుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా సత్యమేవ జయతే దీక్షలో ఆయన మాట్లాడారు. లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించిన చంద్రబాబును ప్రపంచం మొత్తం గుర్తించిందని అన్నారు. అక్రమ అరెస్టు నిరసిస్తూ ప్రపంచంలోని పలు దేశాల్లో ఉన్న తెలుగు ప్రజలు, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఐటి ఉద్యోగులు నిరసన తెలిపారని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా వివిధ పార్టీల నేతలు అరెస్టును ఖండించినట్లు చెప్పారు. ప్రజావేదిక కూల్చి రూ.కోట్ల ప్రజాధనం వృదా చేశాడని జగన్‌పై ఆరోపణలు చేశారు. రైతుల భాగస్వామ్యంతో అమరావతి రాజధాని నిర్మిస్తే జగన్ రాజధానే లేకుండా చేశాడని అన్నారు. పోలవరం ప్రాజెక్టును 70శాతంపైగా చంద్రబాబు పూర్తి చేస్తే వైసిపి ప్రభుత్వం కనీసం ఒకటి రెండు శాతం కూడా అదనపు పనులు చేయలేక డయాఫ్రం వాల్ దెబ్బతినేలా చేసిందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాల ద్వారా లక్షలాది మందికి శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించారని అన్నారు. నేడు చంద్రబాబుకు పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్చుకోలేక ఓటమి భయంతో స్కిల్ డెవలప్మెంట్‌లో అవినీతి జరిగిందని ఆధారాలు లేకుండానే అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. యువగలంతో లోకేష్‌కు పెరుగుతున్న ఆదరణను చూసి తట్టుకోలేక లేక రింగ్ రోడ్డులో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ అక్రమ అరెస్టు కోసం ప్రయత్నిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బత్తుల రాంకోటయ్య, నాగినేని రామకృష్ణ, సంధిరెడ్డి శ్రీనివాసరావు, మన్నం త్రిమూర్తులు పాల్గొన్నారు.

రేపల్లె : చంద్రబాబును అరెస్టు చేయటం దుర్మార్గపు చర్యని ఎంఎల్‌ఎ అనగాని సత్యప్రసాద్ అన్నారు. భావితరాల భవిష్యత్తె ఆశయంగా నిరంతరం శ్రమించిన మచ్చలేని చంద్రబాబుతో మడమ తిప్పిన జగన్ మోహన్ రెడ్డికి పోలీకేంటని మండిపడ్డారు. చంద్రబాబు అక్రమ అరెస్టుతో పార్టీ శ్రేణులు చేపట్టిన రిలే దీక్షలు 19వ రోజుకు చేరాయి. గాంధీజీ 154వ జయంతి సందర్భంగా సత్యమేవ జయతే పేరుతో సోమవారం దీక్షలో పాల్గొన్నారు. టీడీపీ కార్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. మహాత్మాగాంధీ విగ్రహానికి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలపై వినతిపత్రం అందజేశారు. టీడీపీ నాయకులు అనగాని శివ ప్రసాద్, టిడిపి పట్టణ అధ్యక్షులు జిపి రామారావు, వై ధర్మతేజ, వెనిగళ్ళ సుబ్రమణ్యం, నాగమల్లేశ్వరరావు, టి మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

పర్చూరు : స్థానిక టిడిపి కార్యాలయం వద్ద చంద్రబాబు అరెస్టుకు నిరసనగా 24వ రోజు నిరసన దీక్షలు సోమవారం జరిగాయి. దీక్షలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి సలగల రాజశేఖర్, నియోజకవర్గ అధ్యక్షురాలు జరుబుల సంధ్య, ఎంపిటిసి పద్మ, వదనమ్మ, నాగులపాలెం సర్పంచ్ దాసి సుధారాణి, కె రజని, ఎ వాణి, మాధురి, మానం ఈశ్వరమ్మ, టిడిపి మండల అధ్యక్షురాలు నాగేంద్రమ్మ, సరస్వతమ్మ పాల్గొన్నారు.

కారంచేడు : చంద్రబాబు అక్రమ అరెస్టును, రిమాండును వ్యతిరేకిస్తూ 24రోజు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. టిడిపి కార్యాలయంలో ఎఎంసి మాజీ ఛైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి ఆధ్వర్యంలో జరిగిన దీక్షా శిభిరంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. చంద్రబాబు రాజమండ్రి జైల్లో చేస్తున్న సత్యమేవ జయతే దీక్షకు ప్లకార్డులతో సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు కంభంపాటి నరేంద్ర, ఆదిలక్ష్మి, షంషాద్, బోడావుల రామచంద్రరావు, గన్, శివ, పేర్ని ఆంజనేయులు, పునాటి ప్రసాద్, అంబటి సుబ్బారావు, నాయుడమ్మ, యార్లగడ్డ పద్మా, సిహెచ్ రాజ్యలక్ష్మి, శ్రీను, భీముడు, జాలయ్య, ప్రసాద్, వీరాంజనేయులు పాల్గొన్నారు.



బాపట్ల శిభిరంలో గొర్రెపిల్లతో ఇన్‌ఛార్జి నరేంద్రవర్మ

బాపట్ల : చంద్రబాబుపై జగన్ సర్కార్ తప్పుడు కేసులు పెట్టి అక్రమ అరెస్టుకు పాల్పడిందని టిడిపి ఇన్చార్జి వేగేశన నరేంద్ర వర్మ ఆరోపించారు. సోమవారం రిలే నిరాహార దీక్షలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైల్లో, లోకేష్ ఢిల్లీలో, నారా భువనేశ్వరి రాజమండ్రిలో చేపట్టిన సత్యమేవ జయతే దీక్షకు మద్దతు తెలిపారు. రాజకీయంగా ఎదుర్కొనలేకే అక్రమ అరెస్టులు చేశారని అన్నారు. మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. యాదవులు గొర్రె పిల్లతో రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

చీరాల : చంద్రబాబు అక్రమ అరెస్టు రిమాండుకు నిరసనగా టిడిపి ఇన్చార్జి ఎంఎం కొండయ్య ఆద్వర్యంలో రిలే దీక్షలు సోమవారంకు 20వ రోజుకు చేరుకున్నాయి. రిటైర్డ్ ఎంప్లాయిస్ రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. కార్యక్రమంలో కె గోవర్ధనరావు, సిహెచ్ రవీంద్రకుమార్, కె రామారావు దంపతులు, పెడవల్లి శంభుప్రసాద్, టి మాధవరావు, బి వెంకట్రావు, టిడిపి రాష్ట్ర పార్టీ కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు, డేటా నాగేశ్వరరావు, నరాల తిరుపతరాయుడు, ఉసిరిపాటి సురేష్, పులిపాటి శేఖర్, దుడ్డు శామ్యూల్, కొండ్రు రత్నబాబు, దూదేకుల నజీర్, కర్పూరపు సుబ్బలక్ష్మి, దగ్గుబాటి వెంకటరావు, కాగిత అంటోనీ, కౌతరపు నాగేశ్వరి పాల్గొన్నారు.

ఉపాధి హామీపై గ్రామ సభ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

రానున్న ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద అమలు చేయాల్సిన పనులను గుర్తించేందుకు పంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ దారా రవికిరణ్మయి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉపాధి హామీ పథకం టిఏ మాట్లాడుతూ 2023-24 ఏడాదికి గాను 35వేల పని దినాలు పూర్తి చేయాల్సి ఉందని అన్నారు. గ్రామానికి రూ.కోటి నిధులు మంజూరైనట్లు తెలిపారు. పని దినాలు పెంచాలని కోరిన దృష్ట్యా సిఎం జగన్మోహన్‌రెడ్డి మరో 614పనిదినాలు మంజూరు చేసినట్లు చెప్పారు. 2024-25ఏడాదికి 42వేల పది దినాలు కల్పించాల్సి ఉందన్నారు. పంట కాలువలు, మురుగు నీటి కాలువలను గుర్తించి నమోదు చేయించుకుంటే వాటిని కూలీల ద్వారా పనులు చేయించి ఉపాధి కల్పించవ్చన్నారు. గ్రామంలో ప్రస్తుతం రూ.50లక్షలతో అవసరమైన సిసి రోడ్ల నిర్మాణానికి ప్రారంభోత్సవాలు చేపట్టామని తెలిపారు. ఇప్పటి వరకు 95శాతం ఇంటి పన్ను వసూలు పూర్తి చేసినట్లు తెలిపారు. పాలకవర్గ సభ్యులు, కార్యాలయ సిబ్బంది సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జెడ్పిటిసి ఉదయభాస్కరి, ఉప సర్పంచ్ బుర్లే రాంప్రసాద్, మండల ఉపాధ్యక్షులు కె పిచ్చయ్యశాస్త్రి, కో ఆప్షన్ సభ్యులు సలీం, ఎఎంసి డైరెక్టర్ కౌతరపు శ్రీనివాసరావు, కార్యదర్శి కోట శ్రీనివాసరావు ఉన్నారు.

వరిపై పురుగు నివారణకు బ్రహ్మాస్త్రం కషాయం

ప్రజాశక్తి - బట్టిప్రోలు

మండలంలోని సూరేపల్లిలో వరి పంటను తీవ్రంగా దోషం చేస్తున్న పురుగు నివారణకు బ్రహ్మాస్త్రం కషాయాన్ని తయారు చేశారు. ఆకులు అలములతో కూడిన కషాయాన్ని తయారుచేసి పైరు పై పిచ్చికారి చేస్తే పురుగు పూర్తిగా నివారణ అవుతుందని ఎంసిఎ ఝాన్సీరాణి పేర్కొన్నారు. తక్కువ ఖర్చుతో అధిక లాభం కలిగే ఇలాంటి ప్రయోజనాలను రైతులు గుర్తించి వినియోగించుకోవాలని సూచించారు. ఎలాంటి రసాయన పురుగు మందులు వాడకుండా ప్రకృతిలో లభించే ఆకులను సేకరించి తయారు చేసుకోవడం వలన లాభదాయకంగా ఉంటుందన్నారు. గ్రామానికి చెందిన వాకా నాంచారయ్య అనే రైతు సుమారు 20లీటర్ల బ్రహ్మాస్త్రాన్ని తయారుచేసి డ్వాక్రా మహిళలకు వివరించారు.

రోటరీ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్



కంటి వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గుంటూరు శంకర్ నేత్ర వైద్యశాల, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో స్థానిక బాలికోన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 350 మందికి కంటి పరీక్షలు చేసి వారిలో 150మందికి శుక్లాల ఆపరేషన్ అవసరమని వైద్యులు నిర్ధారించారు. ఆపరేషన్లు అవసరమైన వారికి ఈనెల 8న గుంటూరు శంకర్ నేత్రాలయంలో ఉచితంగా ఆపరేషన్ లు నిర్వహిస్తామని తెలిపారు. 8న మధ్యాహ్నం 12గంటలకు స్కూల్ నుండి మూడు బస్సుల్లో అందరినీ తీసుకెళ్లి ఆపరేషన్లు పూర్తిచేసి మంగళవారం మళ్లీ తీసుకువచ్చి హైస్కూల్ వద్ద దించుతామన్నారు. అసిస్టెంట్ గవర్నర్ గాంధీ గారి విగ్రహానికి పూలమాల వేశారు. డాక్టర్ ఆలా శ్రీకృష్ణమూర్తి, డాక్టర్ కమల, డాక్టర్ దీక్షితగుప్త శిబిరం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ రవికాంత్, క్లబ్ అధ్యక్షులు కరి కమలేశ్వరరావు, కార్యదర్శి జెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారి చుండి సాంబశివరావు, ఇంటూరి ఆంజనేయులు, పోపూరి రామమోహనరావు, పేర్ని సత్యనారాయణ, వీరగంధం ఆంజనేయులు, వత్సవాయి రాఘవరాజు, ఐఎంవి ప్రసాద్, హన్ను, భవనం అంజిరెడ్డి, వంకాయలపాటి శ్రీమన్నారాయణ, కొల్లూరి నాయుడమ్మ, కందిమళ్ల రామకోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

ఎల్ఐసి ఏజెన్సీ యూనియన్ లీడర్ 1964ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో పేషంట్లకు పాలు, పండ్లు, బ్రెడ్, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు వల్లెం నాగేశ్వరరావు, మురళీకృష్ణ, లియాఫీ సెంట్రల్ కమిటీ సభ్యులు చుండూరు నరసింహారావు, ధూళిపాళ్ల వీరస్వామి, మోహన్ రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం చేస్తున్న ఫ్రెండ్స్ యూత్ సభ్యులు

వృద్ధురాలకు అండగా ఫ్రెండ్స్ యూత్

ప్రజాశక్తి - కర్లపాలెం

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ఓ పేద వృద్ధురాలి నివాసం కూలిపోయింది. ప్రమాదంలో ఆమె తీవ్ర గాయాలతో వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితురాలు కత్తి మర్తమ్మ కుటుంబ సభ్యులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి తెలిపారు. బిడారుదిబ్బలో కూలిపోయిన నివాసాన్ని సోమవారం పరిశీలించారు. బాధితురాలికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామంలో 1978లో ఓ సంస్థ నిర్వాహకులు పేదవారిని గుర్తించి గృహాలు కట్టించారని, ప్రస్తుతం ఆ గృహాలు వర్షాలకు కూలిపోయే స్థితిలో ఉన్నాయని, ప్రజలపై పడుతూ గాయాలు పాలవుతున్నారని పేర్కొన్నారు. శిథిలా వ్యవస్థకు చేరిన ఇళ్లను పరిశీలించి పక్కా గృహాలు నిర్మించాలని కోరారు. అధికారులు స్పందించకపోతే భవిష్యత్తులో ప్రమాదాలు జరుగుతాయని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మద్దిబోయిన గోపి, మహబూబ్ సుభాని, నందిపాటి సునీల్ శ్రీరామ్, కార్యదర్శి బత్తులు సురేష్, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, సభ్యులు చామర్తి సుబ్బారావు, నరాలశెట్టి సుబ్బారావు, షేక్ నైముళ్ళ, రాజా రమేష్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

ప్రజాశక్తి -కారంచేడు

స్వచ్ఛతే సేవలో భాగంగా పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచి బాలిగ శివపార్వతి, కార్యదర్శి అంజయ్య మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో కార్మికులు కీలకపాత్ర వహిస్తారని అన్నారు. వారిని అందరూ గౌరవించాలని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచి రత్తయ్య చౌదరి పాల్గొన్నారు.

అద్దేపల్లి దళితవాడ రహదారిని పట్టించుకోరా?

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక అద్దేపల్లి దళితవాడలో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న రహదారిని అధికారులు పట్టించుకోవడం లేదంటూ గ్రామస్థుల ఆరోపిస్తున్నారు. దళిత నియోజకవర్గం, దళితుల పాలనలో ఉన్న పంచాయతీలో దళితవాడ పట్ల అధికారుల చిన్నచూపు చూపిస్తున్నారంటూ దళితవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అద్దేపల్లి అంబేద్కర్ విగ్రహం సెంటర్లో ఇటీవల నిర్మించిన సిసి రహదారిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయలేదు. మధ్యలో కొంతమేర రోడ్డును వివిధ రకాల కారణాలతో వదిలేశారు. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ విషయాన్ని అనేకమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్లారు. అయినప్పటికీ ఫలితం లేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 20మీటర్ల మేరా ప్రధాన రహదారిని నిర్మించడానికి కూడా పంచాయతీలో నిధులు లేవా? అంటూ ప్రశ్నిస్తున్నారు. గడప గడపకు వచ్చిన మంత్రి నాగార్జునకు సమస్యను వివరించగా త్వరగా రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అయినప్పటికీ ఎవరికి వారు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ విగ్రహం నుండి స్మశాన వాటికకు వెళ్లే రహదారి కూడా గత ప్రభుత్వ పాలనలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఏర్పాటు చేసి మధ్యలో డస్ట్ ను కూడా నింపారు. అయితే ఆరోడ్డు కలగా ఏళ్లుగా నిలిచిపోయింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు డస్టు లేచిపోయింది. పెద్ద పెద్ద గుంటలు ఏర్పడ్డాయి. ఆ గుంటల్లో వర్షం నీరు నిలబడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



ప్రేమ్‌కుమార్‌కు నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు

నావూరి ప్రేమ్‌కుమార్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా కార్మిక నేత, కీర్తిశేషులు ఎన్. ప్రభుదాస్ కుమారుడు నావూరి ప్రేమ్ కుమార్ ఆదివారం అర్ధరాత్రి మృతి చెందారు. ప్రేమ్ కుమార్ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. కిడ్నీ మార్పిడి జరిగిన తరువాత అనారోగ్యం వెంటాడటంతో మరణించారు. కుమార్ విద్యార్థిగా ఉన్నప్పుడు ఎస్ఎఫ్ఐ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనేవారు. కుమార్ ఆంధ్ర యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రభుదాసు మరణించడం, ఆయన పెద్దల్లుడు చనిపోవడం, ప్రస్తుతం కుమార్ మరణం ఆ కుటుంబానికి తీవ్ర దు:ఖాన్ని మిగిల్చిందని సిపిఎం నాయకులు తెలిపారు. కుమార్ మృతికి సంతాపం, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వారు తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య, వై.సిద్దయ్య, జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, ఒంగోలు నగర కార్యదర్శి జి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, బి.రఘురామ్, సుందరయ్య భవనం ఆఫీస్ కార్యదర్శి షేక్ అమీర్, నగర కమిటీ సభ్యులు తంబి శ్రీనివాసులు, తంగిరాల మహేష్ , గంధం నరసయ్య, అట్లూరి రాఘవులు, చీరాల పార్టీ నాయకులు ఫణిధపు కొండయ్య, త్రోవగుంట పార్టీ నాయకులు సుబ్బారావు, ప్రసాద్ పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సిఎం చేయాలి

ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను రెపరెపలాడించి.. 2024లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా మరో మారు గెలిపించాలని ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు తెలిపారు. సోమవారం అమ్మనబ్రోలు గ్రామంలోని పారిశ్రామికవేత్త ముప్పా సురేష్ స్వగృహంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం, అభివద్ధి సమాంతరంగా గ్రామ గ్రామానికి చేరిందని, తిరిగి ప్రతి గ్రామంలో వైఎస్ఆర్ పార్టీని బలోపేతం చేసే దిశగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అహర్నిశలూ పనిచేయాలని పిలుపునిచ్చారు. మండలంలో గత టిడిపి హయాంలో కన్నా వైసిపి హయాంలోనే ఎక్కువ అభివద్ధి సంక్షేమం జరిగాయన్నారు. గడపగడపకూలో నియోజకవర్గంలో 91 వేల గడపల ప్రజల్లో ఆనందం కనపడుతోందన్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి.. నివాళు లర్పించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాదక్షులు ఇనగంటి పిచ్చిరెడ్డి, పొగాకు బోర్డు డైరెక్టర్ మారెడ్డి సుబ్బారెడ్డి, ఆరోగ్యశ్రీ రాష్ట్ర స్పెషల్ ఆఫీసర్ యాదల అశోక్, సర్పంచ్ బత్తుల రవీణ, మారెళ్ళ వెంకట శేషయ్య, పి.పరంధామిరెడ్డి, కొండయ్య, కత్తి శివ, బత్తుల ప్రసన్న పాల్గొన్నారు.

రికార్డుల పరిశీలన

ప్రజాశక్తి-కొత్తపట్నం

మండలంలోని మడనూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను జిల్లా పంచాయతీ అధికారి జి.వి.నారాయణరెడ్డి సోమవారం పరిశీలించారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా జాతిపిత చిత్రపటానికి పూలమాల వేసి.. నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచి జి.కోటేశ్వరరావు, సంకువారిగుంట సర్పంచి కెసుబ్బరత్నం, పంచాయతీ కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, సంకువారిగుంట పంచాయతీ కార్యదర్శి ఎం.ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుతో వైసిపి పతనం

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో వైసిపి ప్రభుత్వం మొదలైందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ టిడిపి కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించిన సత్యమేవ జయతే దీక్షకు విశేష స్పందన లభించింది. దీక్షకు జనసేన, సిపిఐ నేతలు సంఘీభావం ప్రకటించారు. మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకొని గాంధీజీ చిత్రపటం, ఎన్టీఆర్ చిత్రపటాలకు దామచర్ల జనార్ధనరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేయటం దుర్మార్గమని, రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమించి 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడుని 73 ఏళ్ళ వయస్సులో అరెస్టు చేయటాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. తన రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడు చంద్రబాబు నాయుడు అని, అయనను ఇబ్బందులకు గురిచేసేందుకు వైసిపి ప్రభుత్వం కుట్రలు పన్నుతుందన్నారు. అక్రమ కేసులు పెట్టి బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. దీక్షకు సంఘీభావం ప్రకటించిన జనసేన పార్టీ, సిపిఐ నేతలకు ధన్యవాదాలు తెలియజేశారు. వైసిపి ప్రభుత్వం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా నారా చంద్ర బాబు నాయుడు ఏమీ చేయలేరన్నారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజి, టిడిపి నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు, కొరారి నాగేశ్వరరావు, కొల్లిపల్లి సురేష్, టివి శ్రీరామ్మూర్తి, పల్లపోతు వెంకటేశ్వర్లు, బండారు మదన్, సాయిజనార్ధన్, రాజ్‌విమల్ గుర్రాల, గోగినేని రామారావు, బండారు మదన్, మహిళా నాయకురాళ్ళు నిడమానూరి పావని, బీరం అరుణ, నాళం నరసమ్మ, ఆర్ల వెంకటరత్నం, యు.నాగేంద్రమ్మ, తమ్మిశెట్టి రమాదేవి, గంగవరపు పద్మావతి, తెలుగునాడు అంగన్‌వాడీ, డ్వాక్రా రాష్ట్ర కార్యదర్శి పెద్దిశెట్టి వరలక్ష్మి, కొక్కిలిగడ్డ లక్ష్మి, పసుపులేటి సునీత, షేక్ ఆరిఫా, భవానీ, జనసేన పార్టీ నాయకులు కళ్యాణ్ ముత్యాల, సిహెచ్ రాంబాబు, సిపిఐ నాయకులు పివిఆర్ చౌదరి, ఉప్పుటూరి ప్రకాశరావు, టిడిపి, జనసేన, సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

కోపాన్ని నియంత్రించుకుంటే నేరాలు జరగవు

- ఘనంగా ఖైదీల సంక్షేమ దినోత్సవం



గాంధీకి నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్


కోపాన్ని నియంత్రించుకుంటే సమాజంలో నేర సంఘటనలు జరగకుండా ఉంటాయని జిల్లా ప్రిన్సిపల్, సెషన్స్ జడ్జి ఏ.భారతి తెలిపారు. వ్యక్తిగత క్రమశిక్షణ పాటిస్తూ సత్ప్రవర్తనతో సాగిన మహాత్మ గాంధీజీ జీవితం మనందరికీ ఆదర్శనీయంవన్నారు. మహాత్మాగాంధీజీ 154వ జయంతిని పురస్కరించుకుని సోమవారం జిల్లా జైలులో నిర్వహించిన 'ఖైదీల సంక్షేమ దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. శ్యాంబాబు, ఏఎస్పి శ్రీధర్‌బాబు, రాష్ట్ర బాల హక్కుల పరిరక్షణ సమితి సభ్యురాలు బత్తుల పద్మావతితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ సహనం, క్షమాగుణం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. తప్పు చేయకూడదు అన్న గాంధీజీ ఆలోచన స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఆమె సూచించారు. క్షణికావేశంలో నేరానికి పాల్పడితే జైలుకు శిక్ష అనుభవిస్తూ కుటుంబానికి దూరంగా ఉండాల్సి వస్తుందన్నారు. అంత మాత్రాన జీవితం ముగిసి పోలేదని, ప్రవర్తన మార్చుకుని జైల్లో పరివర్తన పొంది బాధ్యత గల పౌరులుగా బయటకు వెళ్లాలని ఆమె తెలిపారు. ప్రభుత్వాలు కూడా ఈ దిశగా చట్టాలు చేస్తున్నాయని, జైళ్లు కేవలం కారాగారాలుగానే కాకుండా ఖైదీలలో వత్తిపరమైన నైపుణ్యం పెంచే కర్మాగారాలు తీర్చి దిద్దుతున్నాయన్నారు. కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఆవేశంలో నేరానికి పాల్పడినా ఆత్మ పరిశీలన చేసుకొని జీవితాలను సరి చేసుకోవడానికి ప్రయత్నించాలని ఖైదీలకు సూచించారు. ఏఎస్పి శ్రీధర్ బాబు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర సమయంలో గాంధీజీ జైలు జీవితం గడిపారని, ఆయన జయంతిని పురస్కరించుకుని ఖైదీల సంక్షేమ దినంగా పాటిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డిఎల్ఎస్ఎ కార్యదర్శి శ్యాంబాబు, జైలు పర్యవేక్షకులు పోచా వరుణారెడ్డి, జైలర్ వి.రమేష్, జైలు సివిల్ అసిస్టెంట్ సర్జన్ బ్రహ్మ తేజ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మహాత్ముని మార్గం అనుసరణీయం

కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

అహింస అనే ఆయుధంతో స్వాతంత్ర్యం సాధించిన మహాత్మాగాంధీ చూపిన మార్గం అందరికి అనుసరణీయమని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. మహాత్మాగాంధీ 154వ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఒంగోలు గాంధీరోడ్డులోని గ్రామచావడి వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఏఎస్పి కె.నాగేశ్వరరావు, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నేతలు, అధికారులతో కలిసి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దక్షిణాఫ్రికాలో వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గాంధీ దేశానికి వచ్చి అహింస, సహాయ నిరాకరణ వంటి విధానాలలో పోరాటం చేసి స్వాతంత్ర్యం తీసుకువచ్చారన్నారు. ఆయన చూపిన అహింస, సత్యాగ్రహం వంటి విధానాలు నేడు మనందరికీ అనుసరణీయ మార్గాలుగా మారాయన్నారు. గాంధీజీ ఆశయ స్ఫూర్తితో జిల్లాను అన్ని రంగాల్లోనూ అభివద్ధి పథంలో నడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజం సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన సాగుతోందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసి పాలనను ప్రజలకు చేరువ చేసిందన్నారు. ప్రశాంతంగా ఉంటున్న ఒంగోలులో భూకబ్జాలకు పాల్పడుతూ కొందరు అశాంతి సష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు, రెవెన్యూ అధికారులతో ఇప్పటికే మాట్లాడామన్నారు. అనంతరం జడ్పీ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడారు. కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్ అధికారి శౌర్య మన్ పటేల్, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కుప్పం ప్రసాద్, ఒంగోలు డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, తహశీల్దార్ పి.మురళి పాల్గొన్నారు.



గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, నేతలు

జాతిపితకు ఘన నివాళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జాతిపిత గాంధీ చిత్రపటానికి జిల్లా అడిషనల్ ఎస్పీ పి.మహేష్‌పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, అహింసావాది జాతిపిత మహాత్మా గాంధీ అహింసనే ఆయుధంగా చేసుకొని బ్రిటిష్ వారిని ఎదిరించి, భారత దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించారన్నారు. ప్రపంచం చరిత్రలో గొప్ప వ్యక్తిగా, జాతిపితగా నిలిచారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణ ఉద్యమం లాంటి అనేక రకాలైన ఉద్యమాలలో యావత్ దేశ ప్రజలలో స్వరాజ్య స్ఫూర్తిని రగిలించారన్నారు. స్వాతంత్ర పోరాటంలో ఆయన చూపిన మార్గం, సేవలు, ఆశయాలను మనమందరం స్మరించుకోవాలన్నారు. అలాంటి మహానుభావుడి ఆలోచనలు, సంస్కరణలు మన అందరికి ఎప్పటికీ ఆదర్శప్రాయమన్నారు. నేటి యువత ఆ మహానుభావుడు చూపిన మార్గంలో ముందుకి సాగే నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ.అర్ డి.ఎస్.పి ఎం.డి.హెచ్ ప్రేమ్ కుమార్ , ఎస్.బి సీఐ వి.సూర్యనారాయణ, అడ్మిన్ ఆర్.ఐ ఎల్.మన్మధరావు , వెల్ఫేర్ ఆర్.ఐ బి.శ్రీకాంత్ నాయక్ , ఇతర పోలీస్ అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

4న పామూరులో 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి -ఒంగోలు కలెక్టరేట్

మండల స్థాయిలో నిర్వహించే 'జగనన్నకు చెబుదాం'(స్పందన) కార్యక్రమం పామూరు అనీల్ గార్డెన్స్ కళ్యాణ మండపంలో ఈనెల 4న నిర్వహించనున్నట్లు జిల్లా స్పందన విభాగ సూపరింటెండెంట్ నాగజ్యోతి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, సంయుక్త కలెక్టర్‌తో పాటు జిల్లాలోని అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొంటారన్నారు. జగనన్న చెబుదాం కార్యక్రమాన్ని పామూరు మండలంలోని ప్రజలు వినియోగించుకోవాలని ఆమె కోరారు.

కెవిపిఎస్ జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-మద్దిపాడు

కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మద్దిపాడులో సంఘం జెండాను నాయకులు కాకుమాను సుబ్బారావు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల సమస్యల పరిష్కారానికి కెవిపిఎస్ ఉద్యమాలు చేస్తోందన్నారు. సంఘం పోరాటం ఫలితంగా ఎస్సీ ఎస్టీ కమిషన్, జస్టిస్ పున్నయ్య కమిషన్ సాధించామని తెలిపారు. రాబోయే కాలంలో సామాజిక న్యాయం కోసం ఉద్యమాలు చేయాలని అన్నారు. డిసెంబర్ 4న చలో ఢిల్లీని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బా వెంకటేశ్వర్లు, బందెం సింగయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

గుర్తింపు కార్డుల జారీ కోసం దరఖాస్తులు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లాలోని కళాకారులకు గుర్తింపు కార్డులు జారీ చేయడం కోసం సంబంధిత కళాకారులు పూర్తి వివరాలతో అక్టోబర్ 5 లోపు తమ దరఖాస్తులను కార్యాలయంలో సమర్పించాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.సుభాషిణి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని కళాకారులకు కొత్తగా గుర్తింపు కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ మేరకు రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ ద్వారా కళాకారులకు గుర్తింపు కార్డులు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి కళాకారుల వివరాలను మరియు జాబితాలను నిర్దేశిత ప్రొఫార్మాలో రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ కార్యాలయానికి పంపడం కోసం అక్టోబర్ 9లోగా జాబితాలను పంపవలసిందిగా రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. కావున జిల్లాలోని అర్హత కలిగి ఉండి గుర్తింపు కార్డులు లేని కళాకారులందరూ అక్టోబర్ ఐదు లోపు "జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, సమాచార పౌర సంబంధాల శాఖ, కలెక్టరేట్ , బాపట్ల చిరునామాలో కార్యాలయపు పని వేళలలో అందజేయ వలసిందిగా ఆ ప్రకటనలోతెలిపారు. అర్హత కలిగిన కళాకారు లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.